TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana




చెన్నైలో ఒకే వేదికపై సీఎం.కేటీఆర్ 3లో.

సంపుటి: 13 సంచిక: 400 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ఆదివారం 23-03-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

### వచ్చే నెలలో హైదరాబాద్‌లో

# పునర్విభజనపై రెండో సదస్సు



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు సదస్సులో ఆమోదం...**

చెన్నై, తెలంగాణవాణి:

నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలతో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల హక్కులను కాపాడుకునే క్రమంలో రెండో సదస్సుకు హైదరాబాద్‌లో వేదికకానుంది. పునర్విభజనకు సంబంధించి చెన్నైలో శనివారం నిర్వహించిన సదస్సు ఈ మేరకు తీర్మానించింది. సదస్సులో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునర్విభజనతో నష్టపోనున్న రాష్ట్రాల ప్రజల అభిమతానికి అనుగుణంగా రెండో సదస్సును హైదరాబాద్‌లో నిర్వహిస్తామని, అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు సదస్సులో పాల్గొన్నవారంతా మద్దతు తెలపడంతో పునర్విభజన సదస్సు, సభకు హైదరాబాద్ వేదికగా మారనుంది. పునర్విభజనపై దక్షిణాదితో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల గళాన్ని బలంగా వినిపించేందుకు ఆయా రాష్ట్రాల్లోని అన్ని పార్టీల ఎంపీలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలోనే అన్ని రాజకీయ పరమైన నిర్ణయాలు జరుగుతాయని, ఈ నేపథ్యంలో అక్కడ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ..పరస్పరం సమన్వయం చేసుకుంటూ.. భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు ఎంపీలతో కూడిన కమిటీ పని చేయాలని, ఇందుకు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రులు, నాయకులు అంగీకరించడంతో ఢిల్లీలో ఆ కార్యాలయం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

**సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా రేవంత్ రెడ్డి..**

నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి చరిత్ర.. వర్తమాన పరిస్థితులతో పాటు జనాభా దామాషా, ప్రొరేట్ ప్రకారం పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు, పంజాబ్, ఒడిశా నష్టపోయే తీరును సీఎం రేవంత్ రెడ్డి వివరించడంతో సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ శ్రద్ధగా విన్నారు. నియోజకవర్గాల పునర్విభజన చేపట్టినా లోక్‌సభ సీట్లు పెంచకుండా శాసనసభ సీట్లు పెంచుకునే అవకాశం రాష్ట్రాలకు కల్పించాలని సీఎం సూచించడం ప్రతి ఒక్కరిని ఆకర్షించింది. మహిళలకు 33 శాతం సీట్లు, ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపుపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సూచనలు చాలా అర్ధవంతంగా ఉన్నాయని సదస్సులో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు అభిప్రాయపడ్డారు.



## ఆర్సీబీ అధిరే ఆరంభం !

## కోల్‌కతాపై సూపర్ విక్టరీ..

ఈడెన్ గార్డెన్స్, తెలంగాణవాణి:

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 ఆరంభ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రాయల్ విక్టరీ నమోదు చేసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ లో కేకేఆర్ తో తలపడిన ఆర్సీబీ.. పూర్తి డామినేటింగ్ పర్ఫామెన్స్ తో ఘన విజయం సాధించింది. 16.2 ఓవర్లలో మ్యాచ్ ముగించిన బెంగళూరు జట్టు.. కోల్‌కతాపై 7 వికెట్ల తేడాతో గెలిచి టోర్నీలో శుభారంభం చేసింది.కాగా, ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేపట్టిన కేకేఆర్%ొ% బెంగళూరు ముందు 175 పరుగుల టార్గెట్ సెట్ చేసింది. ఈ పరుగుల ఛేదనలో ఆర్సీబీ బ్యాటర్లు చెలరేగారు. ఆర్సీబీ కొత్త ఓపెనింగ్ జోడీ ఫిలిప్ సాల్ట్ %-% విరాట్ కోహ్లీ 9 ఓవర్లలో విధ్వంసం సృష్టించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్ కు 95 పరుగులు జోడించారు.ఫిలిప్ సాల్ట్ (56) ధనాధన్ ఫిఫ్టీతో అదరగొట్టాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ పడిక్కల్ 10 పరుగులకే పెవిలియన్ చేరగా.. కెప్టెన్ రజత్ పటీదర్ (34) వరుస బౌండరీలతో ఆకట్టుకున్నాడు. ఇక ఆఖర్లో లియామ్ లివింగ్‌స్టోన్ ( 2 ఫోర్లు, 1 సిక్స్ 5 బంతుల్లో 15 నాటౌట్) విన్నింగ్ షాట్ తో మెప్పించాడు. ఈ మ్యాచ్ లో ఆఖరి వరకు క్రీజులో నిలిచిన విరాట్ కోహ్లీ (59 నాటౌట్) మరోసారి ఆకట్టుకున్నాడు.

### నేడు

# అమరవీరుల దినోత్సవం

**భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను స్మరించుకుంటున్న యావత్ భారతం**

2



హైదరాబాద్ (తెలంగాణ వాణి న్యూస్ కో-ఆర్డినేటర్)

తమ అసమాన పోరాటంతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఓ ముగ్గురు వీరులు, చిన్న వయసులోనే దేశం కోసం బలిదానం చేసిన రోజు. భారత దేశ స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో ఎంతో మంది వీరులు ఉన్నా.. వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ మాత్రం ప్రత్యేకం. తెల్ల దొరల బానిస సంకెళ్ల నుంచి భరతమాతను విడిపించేందుకు వీరు చేసిన త్యాగం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించి ఉంది. మదమెక్కిన బ్రిటిషర్లకు ఎదురు తిరిగి తమ ప్రాణాలను ఈ దేశానికి అంకితం ఇచ్చారు. సరిగ్గా 94 ఏళ్ల క్రితం ఇదే రోజు ఆ ముగ్గురు దేశం కోసం తమ జీవితాలను అర్పించారు. వారి త్యాగానికి గుర్తుగా నేడు దేశం మొత్తం 'షాహీద్ దివాస్' ను జరుపుకుంటోంది. తమ అసమాన పోరాటంతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఓ ముగ్గురు వీరులు, చిన్న వయసులోనే దేశం కోసం బలిదానం చేసిన రోజు. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్ధం షహీదీ దివాస్‌గా ప్రకటించారు. ఆ ముగ్గురూ భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. ఉరి కంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరిగిపోనివ్వని ఈ యోధులు, చావును కూడా ఎంతో సంతోషంగా స్వీకరించారు. 1931 మార్చి 23 న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్ హుస్సైన్‌వాలా ప్రావిన్స్ జైల్లో ఈ వీరులను ఉరికి బలిచ్చారు. భరతమాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడ్ని షహీద్ భగత్ సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28 న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన భగత్ సింగ్ చిన్న వయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. నౌ జవాన్ భరత సభ ద్వారా యువతను ఆకర్షించడమే కాకుండా వారిలో స్వాతంత్ర కాంక్షను రగిలించారు. చిన్నతనంలో ఐరోపా విప్లవ ఉద్యమాల గురించి చదివి అరాజకవాదం, సామ్యవాదాలకు ఆకర్షితుడయ్యాడు. ఈ స్ఫూర్తితో హిందూస్థాన్ గణతంత్ర సంఘంలో ముఖ్య నాయకుల్లో ఒకడుగా ఎదిగారు. ఆ తర్వాత ఈ సంస్థను హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చాడు. రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహారదీక్షను చేపట్టడం ద్వారా భగత్ సింగ్ విపరీతమైన మద్దతును కూడగట్టుకున్నాడు.



### రాష్ట్ర వ్యాప్తంగా

# దావత్ ఏ ఇఫ్తార్

## ఘనంగా నిర్వహించండి ....

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్, మార్చి 22, తెలంగాణవాణి :

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు.సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

..................................................

# హక్కుల కోసం తెలంగాణ నుంచి ఉద్యమ పొలికేక

**కొమురవెల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్రకు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం**



హైదరాబాద్, తెలంగాణవాణి :

హక్కుల కోసం తెలంగాణ నుంచే ఉద్యమ పొలికేక మొదలైందని, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం జరగబోయే ఉద్యమం కూడా తెలంగాణనుంచే మొదలవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఉందని, దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ మొదటి వరుసలో ఉంటాయని అని ప్రకటించారు. శనివారం నాడు సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని ఎమ్మెల్సీ కవిత దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ... "బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశాను. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నాను. తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలి. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలి. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బిల్లులను కేంద్రం ఆమోదించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి" అని కవిత పేర్కొన్నారు.దేశంలో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయని, ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని తెలిపారు.అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేయాలని అన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు%ొ% ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించారని, కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు అని, తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్ కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.మరోవైపు, మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేశాయని, ఆ రెండు ప్రాజెక్టులు కలిసి మేడిగడ్డపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా బ్యారేజీకి పర్రెపట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించడం, ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏ ను పంపించడం వంటివి జరిగాయని గుర్తు చేశారు. మరి ఎస్ఎల్బీసీ టన్నల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా... ఎన్డీఎస్ఏ వాళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న కుట్రను ప్రజలు గమనించాలని కోరారు.కాళేశ్వరం నీళ్లు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పొలాలను ఎండబెడుతూ రైతుల నోట్లల్లో మట్టికొడుతున్నదని ధ్వజమెత్తారు. లక్షాలది ఎకరాలు ఎండిపోతున్నా సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు చూస్తూ కూర్చున్నారు తప్పా రైతుల కష్టాలను చూడడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపించడానికి రామగుండం నుంచి రగల్ జెండా ఎత్తుకొని కోరుకంటి చందర్ వచ్చారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పై పిడికిలి ఎత్తి పోరాటం చేస్తేనే పొలాలకు నీళ్లు వస్తాయని అన్నారు. నీటి కోసం పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషి అభినందనీయమన్నారు. "ఒకప్పుడు తలాపున పారేటీ గోదారి... మన బతుకులు ఎడాది అని పాడుకున్న తెలంగాణను కేసీఆర్ గారు గోదావరి నీటితో చెరువును నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ఎండకాలంలో కూడా చెరువులు మత్తడి దుంకేలా గోదావరి నీటిని కేసీఆర్ గారు సద్వినియోగం చేశారు" అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లనే గోదావరి జలాలను ప్రతీ ఇంటికి చేరాయని స్పష్టం చేశారు.

### ఛత్తీస్‌గఢ్ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు

# జ్ఞానపీఠ్ అవార్డ్



ఢిల్లీ ,తెలంగాణవాణి:

ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికయ్యారు. 2024 ఏడాదికి సంబంధించి జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.భారతీయ సాహిత్యానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 'జ్ఞానపీఠ్ అవార్డు'ను అందజేస్తారు. 1944లో ఏర్పాటైన ఈ పురస్కారాన్ని.. దేశంలోనే అత్యున్నత సాహిత్య గౌరవంగా పరిగణిస్తారు. శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత. ఈ పురస్కారం కింద రూ.11 లక్షల నగదు, సరస్వతి కాంస్య విగ్రహాన్ని అందజేస్తారు.హిందీ సాహిత్యం, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అద్భుతమైన కృషికిగానూ ఈ అవార్డు వరించింది. 1999లో ఆయన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత శుక్లానే కావడం విశేషం.

# సంపాదకీయం

## డీలిమిటేషన్‌తో ఎవరికి ప్రయోజనం?

ఉత్తరాన బిజెపి ఎత్తుగడలు నెగ్గినాయి. దేశంలో కొన్ని లౌకిక పార్టీలు చీకటి లోకంలో మగ్గినాయి అన్న గజ్జెల మల్లారెడ్డి మాటలు మళ్ళీ గుర్తొస్తున్నాయి. తాము చేసే ప్రతీ పనిలో ఏదో ఒక మెలిక పెట్టడం బిజెపికి అలవాటే. ఆ మెలిక కూడా మామూలుగా ఉండదు, దాని ప్రభావం చాలా పెద్దగానే ఉంటుంది. తనకు మాత్రమే ప్రయోజనం చేకూరి, ఇతరులు ఇరుకున పడేసేలా బిజెపి చక్కటి వ్యూహంతో ఇరుకున పెడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కూడా అదే పని చేసింది. ఆ బిల్లు లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది కానీ అది అమలు అవ్వాలంటే మాత్రం కొన్ని మెలికలు ఉన్నాయి. అది జనాభా గణన, డీలిమిటేషన్. ఈ రెండింటిలో జనాభా గణన అంశాన్ని పక్కనపెడితే డీలిమిటేషన్ ప్రక్రియ మాత్రం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంటరీ లేదా అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్మించే ప్రక్రియనే డీలిమిటేషన్ అంటారు. జనాభా ప్రాతిపదికన ప్రజాప్రతినిధులు ఉండేలా సీట్లు కేటాయించాలన్న ఆలోచనతో ఈ డీలిమిటేషన్‌ని తెరమీదకు తీసుకొచ్చారు. అంటే పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలో, ప్రతి ప్రతినిధి సభలో సమాన సంఖ్య లో జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. అయితే ఈ డీలిమిటేషన్ ప్రక్రియని అమలు చేయాలంటే ముందుగా రాజ్యాంగం ప్రకారం జనాభా గణన చేయాల్సి ఉంటుంది. నిజానికి 2021లో జనాభా గణన జరగాల్సి ఉంది. కానీ అప్పుడు కొవిడ్ మహమ్మారి కారణంగా అది జరగలేదు. మరో విషయం ఏమిటంటే మోడీ ప్రభుత్వం ఇంతవరకూ జనాభా గణన ప్రారంభించలేదు. ఉత్తర భారతంతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా రేటు చాలా తక్కువ. ఉత్తరాదిన జనాభా గణనీయంగా పెరిగిపోతుంటే దక్షిణాదిలో మాత్రం జనాభా నియంత్రణపై కేంద్రం నిబంధనల్ని పాటిస్తున్నారు. అందుకే జనాభా పెరుగుదల దక్షిణాది రాష్ట్రాల్లో ఒక క్రమంలో ఉంది. మొత్తంగా చెప్పాలంటే దక్షిణాది కన్నా ఉత్తరాది జనాభా ఎక్కువ. ఇలాంటప్పుడు డీలిమిటేషన్ ప్రక్రియ అనేది ఉత్తరాది రాష్ట్రాలకే ప్రయోజనం చేకూరుస్తుంది. జనాభా ప్రాతిపదికన సీట్లు ఉండాలన్నది నియమం కాబట్టి ఉత్తరాదిన జనాభా ఎక్కువగా ఉండటంతో అక్కడ సీట్లు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కానీ దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తక్కువగా ఉండటంతో, ఉన్న సీట్లలో కోతపడే ప్రమాదం ఉంది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కింపు తర్వాత కేంద్రం ఖచ్చితంగా చేయాల్సిన పనుల్లో నియోజకవర్గాల పునర్విభజన ఒకటి. జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియోజకవర్గాలను విభజించి, సరిహద్దులు గుర్తిస్తారు. అలాగే ఏయే నియోజకవర్గాలకు ఎస్‌సి, ఎస్‌టి ప్రాతినిధ్యం అవసరం ఉందనే లెక్కలు కూడా తేలుస్తారు. పార్లమెంట్ చట్టం ప్రకారం కేంద్రం ఒక డీలిమిటేషన్ కమిషన్‌ని ఏర్పాటు చేస్తుంది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో పాటు అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్స్ ఇందులో సభ్యులుగా ఉంటారు. 1952లో తొలి డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది. 1951 జనాభా లెక్కల ప్రకారం 36 కోట్ల 10 లక్షల జనాభాకు 494 లోక్‌సభ స్థానాలను గుర్తించారు. 1963లో రెండో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది. 1961 జనాభా లెక్కల ప్రకారం 43 కోట్ల 90 లక్షల జనాభాకు లోక్‌సభ స్థానాల సంఖ్యను 522కు పెంచారు. అలాగే 1973లో 54 కోట్ల 80 లక్షల జనాభాకు గాను ఆ సంఖ్యను 543 కు పెంచారు. ఆ తరువాత 2002 కూడా మరోసారి నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 2001 జనాభా లెక్కల ప్రాతిపదికన కాకుండా 1973 నాటి జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, తగ్గించకుండా 543 స్థానాలనే కొనసాగించారు. అంతేకాదు మరో 25 ఏళ్ల వరకు అంటే 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియను చేయరాదని 84వ సవరణ ద్వారా పార్లమెంట్‌లో ఒక చట్టం చేశారు.

1952లో అప్పటి భారత ప్రభుత్వం జనాభా పెరుగుదలను అదుపులో పెట్టడం కోసం ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాంను తెరపైకి తీసుకొచ్చింది. 1976 తర్వాత ఈ కార్యక్రమం ఉధృతంగా కొనసాగింది. కేంద్రం ఆదేశాల ప్రకారమే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను అమలు చేయడంలో చాలా చురుకుగా వ్యవహరించాయి. జనాభా పెరగకుండా చూసుకోవడంలో విజయం సాధించాయి. దీంతో ఉత్తరాది రాష్ట్రాల జనాభాతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల చాలా వరకు తగ్గింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు సాధించిన ఈ విజయమే ఇప్పుడు తమ పాలిట శాపమైంది. ఎందుకంటే జనాభా ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరగనుండటంతో ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలు పెరుగుతాయి. తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. ఇది కేవలం లోక్‌సభలోనే కాదు రాజ్యసభలో రాష్ట్రాలకు కేటాయించే రాజ్యసభ సభ్యుల సంఖ్యపై కూడా అంతే ప్రభావం చూపిస్తుంది. దీంతో భవిష్యత్‌లో పార్లమెంట్‌లో అన్ని రకాలుగా తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. దీని వల్ల పార్లమెంట్‌లో తమ డిమాండ్లను వినిపించే అవకాశాలు, హక్కులతో పాటు కేంద్రం ఇచ్చే నిధులను కూడా కోల్పోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉండగా అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 129 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అంటే మొత్తం సంఖ్యలో ఇది కేవలం 24 శాతం మాత్రమే. వాటిలో తెలంగాణ నుండి 17, ఎపి నుండి 25, కేరళ నుండి 20, తమిళనాడు నుండి 39, కర్ణాటక నుండి 28 స్థానాలు ఉన్నాయి. 1951, 1961, 1971 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ స్థానాలు పెరిగిన తీరు చూస్తే ఇప్పుడున్న జనాభా ప్రకారం ప్రతీ 20 లక్షల మందికి ఒక లోక్‌సభ స్థానం ప్రకారం విభజించే అవకాశం ఉంది. అలా చూసుకుంటే మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుండి 753 కు పెరుగుతాయి. అప్పుడు తెలంగాణకు 3 స్థానాలు పెరిగి 20, ఆంధ్రప్రదేశ్‌కు 3 స్థానాలు పెరిగి 28, తమిళనాడుకు 2 స్థానాలు పెరిగి 41, కర్ణాటకకు 8 స్థానాలు పెరిగి 36 స్థానాలు ఉండగా కేరళకు 1 స్థానం తగ్గి 19 స్థానాలు ఉండనున్నాయి. పెరగబోయే మొత్తం 753 స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాల వాటా కేవలం 144 మాత్రమే ఉంటుంది. అంటే మొత్తం పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల వాటా ఇప్పటి వరకు ఉన్న 24 శాతం నుండి 19 శాతానికి తగ్గుతుంది. ఇప్పటికే 80 లోక్‌సభ స్థానాలతో ఉత్తరప్రదేశ్ ఎక్కువ స్థానాలు ఉన్న రాష్ట్రంగా నెంబర్‌వన్ స్థానంలో ఉంది. అందుకే కేంద్రం లో అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకైనా యుపిలో విజయం ఎంతో ముఖ్యం. 2026 డీలిమిటేషన్ తరువాత యుపిలో లోక్‌సభ స్థానాల సంఖ్య 80 నుండి 128కి పెరిగే అవకాశం ఉంది. అదే కానీ జరిగితే ఈ నియోజకవర్గాల పునర్విభజనతో ఎక్కువ లాభం పొందే రాష్ట్రం యుపి అవుతుంది. ఇక ప్రస్తుతం యుపిలో ఎక్కువగా ఏ పార్టీ హవా నడుస్తుందో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. ఆ తరువాత ఎక్కువ లాభం పొందే రాష్ట్రాల్లో బీహార్ ఉంటుంది. యుపి తరువాత ఎక్కువ జనాభా ఉన్న బీహార్ లో ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల సంఖ్య 40 నుండి 70కి పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ఇప్పుడున్న 48 లోక్‌సభ స్థానాల నుండి 68కి పెరిగే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇప్పుడున్న 29 స్థానాల నుండి 47కు పెరిగే అవకాశం ఉంది. అలాగే రాజస్థాన్‌లో 25 స్థానాల నుండి 44 స్థానాలకు పెరిగే ఛాన్స్ ఉంది. ఈ అంచనాల ప్రకారం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం భారీగా తగ్గిపోనుండగా ఉత్తరాది రాష్ట్రాల ప్రాతినిధ్యం భారీగా పెరిగిపోనుంది. అంటే దక్షిణాది రాష్ట్రాలు భయపడుతున్నట్టు ఇక్కడి ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండానే ఉత్తరాది సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు. బిజెపి వాదన ప్రకారం సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కానీ ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలా చాలా తక్కువ. ఒక్కముక్కలో చెప్పాలంటే దక్షిణాది ఎంపి సీట్లు అక్కర్లేకుండానే ఉత్తరాదిన గెలిచే సీట్లతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు. అలాంటప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యతా ఉండకపోవచ్చు. పైగా నియోజకవర్గాల సంఖ్యను బట్టే నిధులు విడుదలవుతాయి. దక్షిణాదికి వచ్చే నిధుల్లోనూ భారీ కోత పడొచ్చు. అంతిమంగా తాజా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం దక్షిణాదికి అన్ని విషయాల్లో మొండిచెయ్యే అనేది రాజకీయ పార్టీలు, రాజకీయ విశ్లేషకుల మాట.

# నేడు అమరవీరుల దినోత్సవం

## భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను స్మరించుకుంటున్న యావత్ భారతం



మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ (తెలంగాణ వాణి న్యూస్ కో-ఆర్డినేటర్)

తమ అసమాన పోరాటంతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఓ ముగ్గురు వీరులు, చిన్న వయసులోనే దేశం కోసం బలిదానం చేసిన రోజు. భారత దేశ స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో ఎంతో మంది వీరులు ఉన్నా.. వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ మాత్రం ప్రత్యేకం. తెల్ల దొరల బానిస సంకెళ్ల నుంచి భరతమాతను విడిపించేందుకు వీరు చేసిన త్యాగం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించి ఉంది. మదమెక్కిన బ్రిటిషర్లకు ఎదురు తిరిగి తమ ప్రాణాలను ఈ దేశానికి అంకితం ఇచ్చారు. సరిగ్గా 94 ఏళ్ల క్రితం ఇదే రోజు ఆ ముగ్గురు దేశం కోసం తమ జీవితాలను అర్పించారు. వారి త్యాగానికి గుర్తుగా నేడు దేశం మొత్తం 'షాహీద్ దివాస్' ను జరుపుకుంటోంది. తమ అసమాన పోరాటంతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఓ ముగ్గురు వీరులు, చిన్న వయసులోనే దేశం కోసం బలిదానం చేసిన రోజు. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివాస్‌గా ప్రకటించారు. ఆ ముగ్గురూ భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. ఉరి కంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరిగిపోనివ్వని ఈ యోధులు, చావును కూడా ఎంతో సంతోషంగా స్వీకరించారు. 1931 మార్చి 23 న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్ హుస్సైన్‌వాలా ప్రావిన్స్ జైల్లో ఈ వీరులను ఉరికి బలిచ్చారు. భరతమాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడ్ని షహీద్ భగత్ సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28 న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన భగత్ సింగ్ చిన్న వయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. నౌ జవాన్ భరత సభ ద్వారా యువతను ఆకర్షించడమే కాకుండా వారిలో స్వాతంత్ర కాంక్షను రగిలించారు. చిన్నతనంలో ఐరోపా విప్లవ ఉద్యమాల గురించి చదివి అరాజకవాదం, సామ్యవాదాలకు ఆకర్షితుడయ్యాడు. ఈ స్ఫూర్తితో హిందూస్థాన్ గణతంత్ర సంఘంలో ముఖ్య నాయకుల్లో ఒకడుగా ఎదిగారు. ఆ తర్వాత ఈ సంస్థను హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చాడు. రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహారదీక్షను చేపట్టడం ద్వారా భగత్ సింగ్ విపరీతమైన మద్దతును కూడగట్టుకున్నాడు.

పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ అధికారి స్కాట్స్ హత్యకు భగత్ సింగ్ వేసిన పథకం విఫలమైంది. స్కాట్స్ అనుకుని మరో ఎస్ఐ సాండర్స్‌ను హత్య చేశారు. 1929 ఏప్రిల్ 8 న పార్లమెంట్ హాల్‌లో బాంబు విసిరడంతో భగత్ సింగ్ పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది. తమ స్వాతంత్ర్య కాంక్షను తెలియజేయడానికే బాంబు వేశాం తప్ప, ఎవరినీ హత్య చేయడానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. భగత్ సింగ్‌తోపాటు సుఖ్‌దేవ్, రాజ్‌గురులు కూడా ఈ దాడిలో పాల్గొన్నారు. పార్లమెంట్ హాల్లో మనుషులు లేని ప్రదేశంలోని సాధారణ బాంబు విసిరి భారతీయుల మనోగతాన్ని తెలియజేయాలన్నదే ఈ వీరులు ప్రదానోద్దేశం. అయితే దీన్ని మాత్రం బ్రిటిష్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి విచారణ త్వరగా పూర్తిచేసి ఉరిశిక్షను అమలు చేసింది. తన కొడుకును కేసు నుంచి బయటపడేయడానికి భగత్ సింగ్ తండ్రి చాలా ప్రయత్నించారు. అయితే తండ్రి ప్రయత్నాలను వారించిన ఆయన, దీని వల్ల ప్రయోజనం ఉండదని తెలిపాడు. మమ్మల్ని విడిచిపెట్టే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి లేదు కాబట్టి దీనిపై దొంగ సాక్ష్యాలను సృష్టించి విచారణను వేగంగా పూర్తిచేయడానికి ఏర్పాటు చేస్తుందంటూ తెల్లదొరల అంతరంగాన్ని ముందే పసిగట్టి తండ్రికి తెలిపాడు. అనుకున్నట్టుగానే ఈ ముగ్గురు వీరుల్ని బ్రిటిష్ ప్రభుత్వం దోషులుగా నిర్ధరించి ఉరికంబం ఎక్కించింది. సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 గంటలకు విప్లవ వీరులను ఉరి తీశారు. నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరి శిక్ష అమలులో లేదు, అందుకే వారి మృత దేహాలను జైలు వెనుక గోడలు పగులగొట్టి రహస్యంగా తీసుకెళ్లి సట్లెజ్ నది తీరాన దహనం చేశారు. మృతదేహాలు ప్రజల కంటబడితే ఉపద్రవం ముంచుకొస్తుందనే ఇలా చేశారు.

# క్షమాభిక్ష కోరం - మమ్మల్ని కాల్చి చంపండంటూ..



### పంజాబ్ గవర్నర్ కు లేఖ రాసిన భగత్ సింగ్,రాజగురు సుఖ్ దేవ్ లు

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవోద్యమంలో పాల్గొని శిక్ష విధించబడ్డ వారిలో భగత్సింగ్, విడిసావర్కర్లు ప్రభుత్వానికి వేర్వేరుగా చేసిన విజ్ఞప్తులివి. సామ్యవాద సిద్ధాంత భూమిక ఉన్న భగత్సంగ్కూ అతని మిత్రులకూ ఉరిశిక్ష విధించబడితే,'భరతమాత' విముక్తి కోసం తీవ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు సావర్కర్కు50 సం?రాలు శిక్ష పడింది. భగత్ సింగూ అతని మిత్రుల్ని లాహోర్ జైలులో నిర్బంధిస్తే,సావర్కర్ను అండమాన్ జైలుకు పంపారు. బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించినట్లు మోపబడిన అభియోగాన్ని గౌరవంగా స్వీకరించిన భగత్ సింగ్ తమను ఉరి తీయడం సరి కాదనీ, కాల్చి చంపాలనీ అందుకు ఒక బెటాలియన్ను తమ పైకి పంపాలని యుద్ధగర్జన చేశాడు. కాగా,క్షమాభిక్ష కోరుతూ సావర్కర్ తనను ప్రమాదకర ఖైదీగా గుర్తించడం అన్యాయమనీ శిక్ష తనను నీరు గారుస్తున్నదనీ,విప్లవ కార్యక్రమాన్ని విడిచిపెట్టి ప్రభుత్వ అనుకూలునిగా మారతాననీ పదే పదే సాగిలపడ్డాడు. 1931లో భగత్సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరికంబం ఎక్కితే, 1924లో విడుదలైన సావర్కర్ అన్నట్టుగానే 'హిందూత్వ' ప్రతిపాదనతో హిందూ ముస్లిం విభజనకు కారకుడై బ్రిటీష్కు సహకరించాడు. భారతీయ జనతా పార్టీ జాతీయవాదానికి దుర్ వ్యాఖ్యానం చేస్తున్న ఈ దశలో ఈ రెండు లేఖల్లో వ్యక్తమైన వ్యక్తిత్వాల మధ్య వైరుధ్యం గమనించండి.

**భగత్సింగ్,రాజగురు సుఖ్ దేవ్ లేఖ**

**-క్షమాభిక్ష కోరం - మమ్మల్ని కాల్చి చంపండి.**

ఒకవైపున శ్రేయోభిలాషులు క్షమాభిక్ష పిటిషన్పై సంతకం చేయించాలని ప్రయత్నిస్తుంటే మరో వైపున భగత్ సింగ్ ప్రభృతులు తమను ఉరి తీయడానికి బదులు కాల్చిచంపాలంటూ గవర్నర్కు లేఖ రాశారు. తాము బ్రిటిష్ రాజుకు వ్యతిరేకంగా కుట్ర పన్నామని అభియోగంతో శిక్ష విధించారు గనక యుద్ధఖైదీలుగా పరిగణించి కాల్చిచంపాలనేది వారి వాదన.

**మార్చి 20, 1931**

**పంజాబ్ గవర్నర్ గారికి,**

**సర్,**

సగౌరవంగా కింది విషయం మీ దృష్టికి తెస్తున్నాము :

భారతదేశంలోని బ్రిటీషు ప్రభుత్వాధినేత అయిన వైస్రాయి ఆర్డినెన్సు ప్రకారం ఏర్పడిన లాహోరు కుట్ర కేసు స్పెషల్ ట్రిబ్యునల్ మాకు 1930లో ఉరిశిక్ష విధించింది. అయిదవ జార్జి చక్రవర్తికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించామనేది మా పైన మోపబడిన అభియోగాలన్నిటిలోకి పెద్దది. కోర్టు ఇచ్చిన ఈ తీర్పులో రెండు ప్రధానాంశాలున్నాయి :ఒకటి- ఆంగ్లజాతికీ,భారతీయులకీ మధ్య ఓయుద్ధం నడుస్తున్నది. రెండవది మేం వాస్తవంగా ఆ యుద్ధంలో పాల్గొన్నాము. అందువల్ల మేం రాజకీయ యుద్ధఖైదీలమై వున్నాము. ఈ రెండు నిర్ధారణ మరీ అతిశయోక్తిగా అనిపించినప్పుడు, అది మిమ్మల్ని గౌరవించడంగా భావించకుండా వుండటం కష్టం. మొదటి వ్యాఖ్య గురించి కాస్త వివరంగా చర్చిస్తాము. పైకి చూస్తే ఎలాంటి యుద్ధమూ జరగడం లేదు. అయినప్పటికి కోర్టు వారి ఈ వ్యాఖ్యం విలువైందిగానే తీసుకోదలిచాం. అయితే దాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడానికి గాను మేము వివరణ ఇవ్వాలనుకుంటున్నాం. భారతదేశ ప్రజలపై దోపిడీ సాగుతున్నంత కాలం,వారి సహజ వనరులు అతి కొద్ది మంది పరాన్నభుక్కులు కొల్లగొట్ట బడుతున్నంత కాలం ఈ యుద్ధం కొనసాగుతూనే వుంటుంది. వారు బ్రిటిషు పెట్టుబడిదారులే కావచ్చు. లేదా భారతీయ మిశ్రమ వర్గీయులే కావచ్చు. లేదా అచ్చమైన భారతీయులే కావచ్చు. వారు ఈ దారుణమైన దోపిడీని మిశ్రమ పద్ధతిలో గాని లేక పూర్తిగా భారతీయ అధికార యంత్రాంగం ద్వారా గాని సాగిస్తుండవచ్చు. కాని ఎలా జరిగినా వీటి మధ్య పెద్ద తేడా వుండదు. మీ బ్రిటీషు ప్రభుత్వం భారతీయ సమాజంలో కులీన వర్గానికి చెందిన కొంత మంది నాయకులను రాయితీలతో లోబరుచుకొని రాజీలకు వచ్చినా దాని వల్ల తాత్కాలిక నిరుత్సాహం తప్ప ప్రధాన శక్తుల స్ఫూర్తి ఏ విధంగానూ దెబ్బ తినదు. భారతీయ ఉద్యమ అగ్రస్థానంలో వున్న పార్టీ ఇప్పుడు మరోసారి యుద్ధ రంగంలో చిక్కుకు పోయింది. మా గురించి ఆ నాయకులు సానుభూతి వ్యక్తం చేసినందుకు నేను కృత్యములుగా వుంటాము. కాని వారు ఎంతగా కళ్లు మూసుకుపోయి వున్నారంటే వారు మీతో కలిసిన శాంతి సంప్రదింపుల్లో నిరాశ్రయులైన, అనాథలైన,నిర్భాగ్యులైన మహిళా కార్మికులను కూడా మర్చిపోయారు. ఈ మహిళలు తమ వూహాజనిత అహింసా వాదానికి వ్యతిరేకులుగా తాము పరిగణించే శత్రువులకు అగ్రగాములుగా వున్నారని వారి భావన. నిజానికి అదంతా గడచిపోయిన ఘట్టం. ఈ వీరనారులు, మీ ప్రభుత్వం నిషిద్ధ వ్యక్తులుగా ప్రకటించిన తమకు ప్రియతమ భర్తల కోసం సోదరుల కోసం నిస్వార్థంగా త్యాగాలు చేశారు. చేయడానికి సిద్ధపడ్డారు. ఆఖరుకు తమను తాము బలి చేసుకున్నారు. మీ తాబేదార్లు వారి ప్రతిష్టను వారి పార్టీ గౌరవాన్ని దెబ్బ తీసేందుకు కట్టుకథలు అల్లే నీచత్వానికి దిగజారవచ్చు గాని వారు వాస్తవంలో నిష్కళంక వ్యక్తిత్వానికి ప్రతీకలుగా వున్నారు. ఈ సమరం కొనసాగవలసిందే. అది ఆయా దశలలో రకరకాల రూపాలు ధరించవచ్చు. కొన్ని సార్లు బహిరంగంగా, మరికొన్ని సార్లు రహస్యంగా వుండవచ్చు. కొన్ని సార్లు ప్రచార రూపంలో ఉంటే మరొక సందర్భంలో జీవన్మరణ సంగ్రామంగా మారవచ్చు. అది ఎలా వుంటుందనేది మీ చేతలను బట్టి వుంటుంది. రక్తసిక్తంగా వుంటుందా,సాపేక్షంగా శాంతియుతంగా సాగుతుందా అనేది మీ చేతలను బట్టి నిర్ణయమవుతుంది. అయితే అది నిర్విరామంగా కొనసాగుతూనే వుంటుంది. అల్పమైన అర్థరహితమైన నైతిక మీమాంసలతో నిమిత్తం లేకుండా సాగవలసిందే. బహుశా మరింత శక్తివంతంగా,మరింత సాహసోపేతంగా, అచంచల సంకల్పంతో సోషలిస్టు రిపబ్లిక్ స్థాపించే దాకా సాగవలసిందే. ప్రస్తుత సామాజిక వ్యవస్థ స్థానంలో ఒక నూతన వ్యవస్థ ఏర్పడే వరకూ సామాజిక సౌభాగ్యం ప్రాతిపదికంగా అన్ని రకాల దోపిళ్లకు భరత వాక్యం పలికే వరకూ ఆ సమరం సాగవలసిందే. మానవాళికి నవోదయం కలిగే వరకూ ఈ పోరాటం సాగవలసిందే. సమీప భవిష్యత్తులోనే అంతిమ పోరాటం జరిగి తుది పరిష్కారం సాధించుకోవలసి వుంటుంది. పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద దోపిడీకి రోజులు చెల్లనున్నాయి. ఈ యుద్ధం మాతో ప్రారంభం కాలేదు. మాతోనే ముగిసిపోదు. చారిత్రక ఘటనలు. ప్రస్తుత వాతావరణం అనివార్యంగా అందుకు దారి తీస్తాయి. మేము సవినయంగా చేసే త్యాగాలు ఆ పోరాట హారంలో చిన్న చిన్న లింకుల వంటివి. ఆ హారాన్ని జతిన్ దాస్,అనుపమ త్యాగం,అత్యంత విషాదకర మైనప్పటికీ మహోన్నతమైన భగవతీ చరణ్ త్యాగం,మా ప్రియతముడైన పోరాట వీరుడు ఆజాద్ మహత్తర అమరత్వం అత్యంత నిశితంగా సుందరవంతంగా తీర్చిదిద్దాయి. ఇక మా విధికృతానికి సంబంధించి ఒక విషయం చెప్పదలచాము. మీరు మా ప్రాణాలు తీయదల్చుకుంటే తప్పక చేస్తారు. అధికారం మీ చేతుల్లో వుంది. ప్రపంచంలో అధికారమే అతి పెద్ద సమర్థనగా వుంటుంది. బలమున్నవాడి మాటే చెల్లుతుందన్న మాట మాకు తెలుసు. మా మొత్తం విచారణక్రమం అందుకు నిదర్శనంగా వుంది. మీ కోర్టు తీర్పు ప్రకారం మేము మీ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించాం. కనక మేము యుద్ధ ఖైదీలం. మమ్ములను అలాగే పరిగణించవలసిందిగా మేము కోరుతున్నాము. ఇక మీరు ఉరి తీయడానికి బదులు మమ్మల్ని యుద్ధఖైదీల మాదిరిగా తుపాకితో కాల్చి చంపాలి. మీ కోర్టు చెప్పిన మాట నిజమో కాదో నిరూపించుకుంటారో లేదో మీ ఇష్టం. మమ్మల్ని తుపాకీతో కాల్చి వేయడానికి ఒక దళాన్ని పంపించవలసిందిగా మీ సైన్య విభాగానికి ఉత్తర్వులివ్వగలరని ఆశిస్తూ అలా చేయవలసిందిగా కోరుతున్నాం.

**భవదీయులు**

**భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్**



## పెద్ద మొత్తంలో ఢిల్లీ ఫారెన్ లిక్కర్ పట్టివేత

**రూ. 22 లక్షల మద్యం,నగదు కారు స్వాధీనం.**

**ఐదుగురిపై కేసు నమోదు.**

**ఇద్దరు వ్యక్తుల అరెస్టు.**

**233 బాటిల్స్ ఫారిన్ లిక్కర్ సీజ్.**

హైదరాబాద్:మార్చి 22 (తెలంగాణ వాణి ప్రతినిది)

హైదరాబాద్ లోని బషీర్బాగ్ కేఫ్ బాహర్ రెస్టారెంట్ సమీపంలో టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో ఢిల్లీకి చెందిన 233 ఫారిన్ లిక్కర్ బాటిల్ లను హైదరాబాద్ ఎన్ఫోర్స్ బీ టీం పట్టుకున్నారు.174.5 లీటర్ల మద్యం,24 రకాల 233 ఫారెన్ మద్యం బాటిల్లను ఎక్సైజ్ ఎన్ఫోర్స్ బి టీం సీఐ చంద్రశేఖర్ గౌడ్ టీం పోలీసులు పట్టుకున్నారు.పట్టుకు న్న మద్యం విలువ తెలంగాణ మద్యం ధరల ప్రకారం రూ.9,68, 150 విలువ ఉంటుందని అంచనా వేశారు.మద్యం బాటిల్లతో పాటు ఒక కారును రూ. 35 వేల నగదును రెండు సెల్ఫోన్లను ఇద్దరు వ్యక్తుల ను అరెస్ట్ చేశారు.హరీష్ కుమార్ హిర్వాణి అనే వ్యక్తి గతలో మద్యం వ్యాపారిగా కొనసాగారు.గత టెండర్స్ లో మద్యం దుకాణం రాకపోవడంతో తనకున్నటువంటి టాటా వాటర్ గోదాములో ఢిల్లీ నుంచి ఫారెన్ లిక్కర్స్ తెప్పిస్తూ 14 నెలలుగా ఢిల్లీ నుంచి ఫారిన్ లిక్కర్స్ తెప్పించి బాటిల్ పై రూ. 1500 వందల నుంచి రూ.2000 రూపాయలు లాభాలను ఆర్జిస్తున్న ట్లు విచారణలో వెల్లడయింది.ఈ సమాచారం అందుకున్న హైదరాబాద్ ఏసియన్ ఫోర్స్ బి టీం చంద్రశేఖర్ గౌడ్ టీం వాటర్ ప్లాంట్ గోదాంలో దాడి చేసి ఫారిన్ లిక్కర్ను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో దోమలగూడకు చెందిన ప్రధాన నిందితుడు హరికుమార్ ఈర్వాణి సికింద్రాబాద్ కు చెందిన విలియమ్స్ జోసెఫ్ లను అరెస్ట్ చేశారు.ఢిల్లీకి చెందినటువంటి మద్యం వ్యాపారులు దీపక్,ధర్మబట్టి, సునీల్ పై కూడా కేసులు నమోదు చేశారు.ఫారెన్ లిక్కర్ మద్యం బాటిల్లను ఇద్దరు వ్యక్తులను, కారును నగదును అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కే.ఏ.బీ శాస్త్రి,ఎన్ఫో ర్స్మెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి,సీఐ చంద్రశేఖర్ గౌడ్ తెలి పారు. ఫారెన్ లిక్కర్ను పట్టుకున్నటువంటి బృందంలో ఎన్ఫోర్స్ సిఐ ఎస్. చంద్రశేఖర్ గౌడ్,ఎస్సై ఎన్ శ్రీని వాస్,హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జు న్,కానిస్టేబుళ్లు శ్రీకాంత్,సాయి కుమార్,ప్రసాద్,గోపాల్,నవీన్, తరుణి,రాజ్ ఠాకూర్ లో ఉన్నారు.ఎన్ డి పి ఎల్ మద్యం పట్టుకున్న టువంటి ఎన్ఫోర్స్ టీం కి టీం చంద్రశేఖర్ గౌడ్ ను టీం సభ్యు లను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలహాసన్ రెడ్డి స్వయంగా పిలిచి అభినందించారు.

## కళాకారుల ఐక్యత కోసమే క్రికెట్ పోటీలు

**తెలుగు షార్ట్ ఫిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కరీంనగర్**




కరీంనగర్ టౌన్:మార్చి 22 (తెలంగాణ వాణి)

ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ గ్రౌండ్లో తెలుగు షార్ట్ పిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించ డం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు బడుకోలు దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రజాక్, ఉపాధ్యక్షురాలు జవ్వాజి సునీత, తూం పద్మ ,సిరి నరేష్,ప్రత్యేక ఆహ్వానితులు కాంగ్రెస్ నాయకులు పురమళ్ళ శ్రీనివాస్,కేంద్ర కమిటీ సభ్యులు రంగు భాస్కర చారి, గాయత్రీ దేవి,లయన్స్ క్లబ్ ఛైర్మెన్ యాదగిరి శేఖర్ రావు,వెంకటేశ్వ ర్రావు,ఆడిటర్ ద్రోనాచారి,గౌరవ అధ్యక్షులు హరిహరశకల్లా,మిలీ నియం శ్రీనివాస్,సొల్లు అజయ్ వర్మ,తాడూరి మధుకర్,నిమ్మల శ్రీనివాస్,మధు,రామకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలను సన్మా నించిన తమిళనాడు ముఖ్య మంత్రి స్టాలిన్



చెన్నై:మార్చి 22 (తెలంగాణ వాణి ప్రతినిది)

తమిళనాడు ముఖ్య మంత్రి ఎం.కె.స్టాలిన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామా రావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,ఎమ్మెల్సీ సుంకర (శంభీపూర్)రాజు తదితరులను శాలువాలతో సత్కరించారు.ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ప్రధాన కార్యదర్శి,ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యాన చెన్నైలో "జేఏసీ ఫర్ ఫేర్ డీలిమిటేషన్"పేరుతో శనివా రం సమావేశం జరిగింది.నియోజ కవర్గాల పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ అఖిల పక్ష సమావేశం ఏర్పాటైంది. ఐటీసీ గ్రాండ్ చోళా హెూటల్ లో జరిగిన ఈ సమావేశానికి హాజరైన సందర్భంగా స్టాలిన్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్,ఎంపీలు రవిచంద్ర,సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ వినోద్ కుమార్,ఎమ్మెల్సీ రాజు తదితర ప్రముఖులను శాలువా లతో సత్కరించి,జ్ఞాపికలను బహుకరించారు.ఈ సందర్భంగా స్టాలిన్ వెంట ఆయన కుమారుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్,ఎంపీలు దయానిధి మారన్,కనుమొళి తదితరులు ఉన్నారు.

# అరుదైన దృశ్యం..

# ఒకే వేదికపై రేవంత్ రెడ్డి, కేటీఆర్





చెన్నై:మార్చి 22(తెలంగాణ వాణి ప్రతినిది)

పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై దక్షిణాది రాష్ట్రాల సమావేశం ప్రారంభమైంది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతిపక్షాల నేతలు సమావేశం అయ్యారు.ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్,టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రులు నిరంజన్రెడ్డి,జగదీశ్ రెడ్డి హాజరయ్యారు.కేరళ సీఎం పినరయి విజయన్,కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు.వీరంతా నియోజక వర్గాల పునర్విభజనతో దక్షిణాదికి కలిగే నష్టాలపై చర్చలు ప్రారంభిం చారు.కేంద్రానికి వ్యతిరేకంగా చేపట్టాల్సిన చర్యలపైనా పార్టీలన్నీ సమాలోచనలు చేస్తున్నాయి.కాగా,సీఎం రేవంత్ రెడ్డి,బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఒకే వేదికపై కనిపించ డం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.రాష్ట్రంలో ప్రతి రోజూ,ప్రతి నిమిషం కాంగ్రెస్, బీఆర్ఎస్ బద్ధ శత్రువులుగా వ్యవహరిస్తుంటాయి.గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలు, కేసీఆర్ తీరును రేవంత్ రెడ్డి.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు,పథకాలను కేటీఆర్ విమర్శించుకుంటూనే ఉంటారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ రూ.లక్ష కోట్లు తిన్నారని అధికార పార్టీ ఆరోపణలు చేస్తుంటే మూసీ పేరుతో ఢిల్లీకి మూటలు పంపేందు కు ప్రాజెక్టు చేపట్టారంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తుంటారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వమే మేలు చేసిందని రైతు బంధు, రుణమాఫీ చేసిందని రేవంత్ రెడ్డి చెప్తుంటే సగానికి పైగా లబ్ధిదారు లకు కాంగ్రెస్ ఇచ్చే పథకాలు అందడం లేదని కేటీఆర్ మండి పడుతుంటారు.ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అవినీతికి పాల్పడ్డారని అధికార పార్టీ నేతలు అంటుంటే.. రేవంత్ రెడ్డే ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయారంటూ ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఒకే అంశంపై ఏకాభిప్రా యానికి రావడం ఇప్పుడు పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. వారిద్దరూ దక్షిణాది రాష్ట్రాల సమావేశానికి హాజరుకావడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే తెలంగాణ రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా.. రాష్ట్రానికి ప్రమాదం పొంచి ఉందని తెలిస్తే అంతా ఒక్కటిగా చేతులు కలుపుతారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.అందుకు తెలంగాణ ఉద్యమమే ఉదాహరణ అంటు న్నారు.పార్టీలు,కులాలు,మతాలకు అతీతంగా అంతా కలిసి రోడ్లపైకి వచ్చి మరీ తెలంగాణ సాధించు కున్నారని ఇప్పుడు డీలిమిటేషన్ అంశంలోనూ అదే స్ఫూర్తి కనిపి స్తోందంటూ చెప్తున్నారు.కాగా, స్టాలిన్ నేడు ప్రతిపాదించే జేఏసీలో కాంగ్రెస్తోపాటు బీఆర్ఎస్ కూడా భాగస్వామిగా మారితే,ఈ అంశంపై ఇరు పార్టీలూ కలిసి పోరాట కార్యాచరణలో భాగస్వాములు కావాల్సి ఉంటుంది.అదే జరిగితే రాష్ట్రంలో బద్ధశత్రువుల్లా వ్యవహ రిస్తున్న అధికార,ప్రతిపక్షాలైన కాంగ్రెస్,బీఆర్ఎస్ లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రయోజనం కోసం కలిసి పోరాటం చేయాల్సి వస్తుంది.

# దిశా ఆట.. శ్రేయ పాట!

# అంగరంగ వైభవంగా ఆరంభ వేడుకలు!






కోల్ కతా:మార్చి 22(తెలంగాణ వాణి ప్రతినిది)

ఆదిరిపోయే ఆరంభ వేడుకల మధ్య ఐపీఎల్ 2025 సీజన్ కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్ లో ఘనంగా ప్రారంభ మైంది.ఈ ఆరంభ వేడుకలను బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ప్రారంభించగా ప్రఖ్యాత సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన పాటలతో అలరించారు.ఆమి ఝే తోమర్ పాటతో మొదలు పెట్టిన శ్రేయా మా తుఝే సలాం సాంగ్తో తన ప్రదర్శనను ముగించారు.తన ప్రత్యేకమైన పాటను 10 ఫ్రాంచైజీలకు అంకితమిచ్చారు. అయితే ఆడియో క్వాలిటీ సరిగ్గా లేదని స్టేడియంలోని చాలా మంది అభిమానులు ఫిర్యాదు చేశారు. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్తో ప్రేక్షకులను ఉర్రూతలూ గించింది.పలు హిందీ సాంగ్స్కు దిశా పటానీ చిందేసింది.ఆ తర్వాత ప్రముఖ ర్యాపర్ కరణ్ ఆజ్లా తన గాత్రంతో అభిమానులను అలరించాడు.అనంతరం షారూఖ్ ఖాన్ ఈ వేడుకలకు హెూస్ట్గా వ్యవహరిం చాడు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానిం చాడు.18 సీజన్లుగా ఆడుతూ అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు.కోహ్లీతో సరదాగా మాట్లాడిన షారూఖ్ ఖాన్.. అనంతరం కేకేఆర్ సెన్సేషన్ రింకూ సింగ్ను కూడా స్టేజీపైకి ఆహ్వా నించాడు.విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మ వంటి గోల్డెన్ జనరేషన్ ఆటగాళ్లకు కుర్రాళ్లు పోటీ ఇస్తారా? అని రింకూ సింగ్ను ప్రశ్నించగా తాను కూడా ఆ జనరేషన్ ఆటగాడినేని,వాళ్లు ఓల్డ్ జనరేషన్ కాదని బదులిచ్చాడు. అనంతరం రింకూ సింగ్తో కలిసి షారూఖ్ ఖాన్ డ్యాన్స్ చేయగా.. విరాట్ కోహ్లీ పడి పడి నవ్వుకు న్నాడు.ఆ తర్వాత కోహ్లీ కూడా షారూఖ్తో కలిసి డ్యాన్స్ చేశాడు.అనంతరం బీసీసీఐ పెద్దలతో పాటు ఆరంభ వేడుకల్లో పాల్గొన్న సెలెబ్రిటీ లను స్టేజీపైకి షారుఖ్ ఖాన్ ఆహ్వానించగా కేకేఆర్,ఆర్సీబీ కెప్టెన్లు అజింక్యా రహానే,రజత్ పటీదార్లు ట్రోఫీని స్టేజిపైకి తీసుకొచ్చారు.బీసీసీఐ పెద్దలంతా కలిసి భారీ కేకును కట్ చేసి ఐపీఎల్ 2025 సీజన్ను ప్రారం భించారు.జాతీయ గీతంతో ఆరంభ వేడుకలను ముగించారు.

# మెప్మా ఉద్యోగులను అభినందించిన కమిషనర్ మహమ్మద్ అయాజ్

జమ్మికుంట:మార్చి 22
(తెలంగాణ వాణి విలేకరి)

మహిళా సంఘంలోని సభ్యులకు ఋణాలు మంజూరు చేయించి, చెల్లింపుల్లో ముందున్న జమ్మికుంట మెప్మా ఉద్యోగులను శనివారం కమిషనర్ మహమ్మద్ అయాజ్ అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సి పాలిటీ అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచేందుకు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసిందన్నారు.మహిళలు ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించ డానికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిం చాలన్నారు. పట్టణంలో తడి,పొడి చెత్త సేకరణలో ఇంటి ముందుకువచ్చే వాహనాలకు చెత్తను వేరు చేసి అందించాల న్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి టిఎంసి మానస,సీ.ఎల్.అర్పిలు మంజుల, జ్యోతి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి,కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి
### సిర్గాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేషం చారి ,



నారాయణఖేడ్:సిర్గాపూర్ :

మార్చి 22(తెలంగాణ వాణి ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాలకు మండలం లోని అన్ని వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతి యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సిర్గాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగేషం చారి. అన్నారు,ఈ స్వయం ఉపాధి పథకానికి ఒక రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే అర్హులు అన్నారు. ఈ స్వయం ఉపాధి పథకం ద్వారా గరిష్టంగా నాలుగు లక్షల వరకు రుణం అందించినట్లు తెలిపారు. తీసుకున్న రుణంలో 60 నుండి 80 శాంతం వరకు ప్రభుత్వం రాయితీ ఇవ్వనున్నట్లుఆయన తెలిపారు దరఖాస్తుకు ఆధార్ కుల ఆదయ ధృవీకరణ పత్రాలు తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏదో ఒక అంశాలలో ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణం కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సిర్గాపూర్ మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని యూత్ అధ్యక్షులు నాగేశం చారి కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకంలో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.

# అంగడి ఆదాయం తగ్గిస్తే... అంగడంగడి చేస్తాం..!
### అంగడి టెండర్ లలో పలు అనుమానాలు...?
### బి ఆర్ యస్,నియోజికవర్గ అధికార ప్రతినిధి.
### అయిలేని మల్లికార్జున్ రెడ్డి

హుస్నాబాద్, మార్చి 22తెలంగాణ వాణి రూరల్ ప్రతినిది

హుస్నాబాద్ పట్టణం లోని అంగడి టెండర్ లో ఆదాయం తగ్గించేందుకు 2025 సంవత్సరం గాను, అంగడి టెండర్లో పాల్గొన్న టెండర్స్ దారులు రెండు సార్లు వేలం పాటలో పాల్గొని టెండర్ లో వేలం పాడకుండా బహిష్కరణచేయడం లో ఆంతర్యం ఏమిటి... ఈ వ్యవహారం పలు అనుమానాలకు తావునిస్తుందని, అన్నారు, గతం లోని అంగడి కి వచ్చిన ఆదాయం కంటే ఎక్కువ రావలిసిన ఉంది కానీ అంగడి టెండేర్స్ దారులు సిండికెట్ అయి వేలం పాటలో పాల్గొన్నకు%శీ%డా ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తుందని మున్సిపల్ అధికారులు అంగడి టెండర్ పాల్గొనే టెండర్స్ దారులకు డిపాజిట్ డబ్బులు ఎక్కువ పెంచడం వలన చాలా తక్కువ మంది టెండర్ వేలంలో తగ్గారని అందుకోసమే తక్కువ మంది టెండర్స్ లో పాల్గొన్నారు,తక్కువ మంది టెండర్ దారులు ఉండడం వలన ఇష్ట రాజ్యాంగ వ్యవహారిస్తుంద్రు ఆదాయం తగ్గే కొరకే వేలంలో పాల్గొనలేదు కాబట్టి అంగడి ఆదాయం తగ్గకుండా చూసే బాధ్యత మున్సిపల్ అధికారులదే అని మల్లికార్జున్ రెడ్డి,ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# బాధ్యతలు స్వీకరించిన జగిత్యాల మున్సిపల్ కమిషనర్



జగిత్యాల: మార్చి 22, (తెలంగాణ వాణి ప్రతినిధి)

జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా స్పందన శనివారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చిరంజీవి స్థానంలో కమిషనర్ గా స్పందన నియమితులు కాగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ స్పందన కు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు కృషి చేస్తామన్నారు.

# సామాన్య ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్ ఎందుకు?!



రాజపేట: మార్చి 22(తెలంగాణ వాణి విలేకరి)

సామాన్యులకు ఉపయోగం లేని బడ్జెట్ గా ఉన్నదని బిజెపి రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ విలేకరుల ప్రకటన లో అన్నారు.ఆరు గ్యారెంటీలు 66 పథకాలు 420 హామీలతో కాలయాపన చేశారు. ఈరోజు అసెంబ్లీలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ అబద్దాల వర్షం కురిపించారు. కానీ ప్రజలకు న్యాయం చేసేలాగా బడ్జెట్ లేదని నీరటి చంద్రమోహన్ అన్నారు.నిరుద్యోగ అభివృద్ధి చేస్తానని నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే ఈరోజు రైతులను కూడా నట్టేట్లో ముంచిన ప్రభుత్వం ఏదయ్యా అంటే కాంగ్రెస్ పార్టీ దేనని మహిళలకు 2500 ఇస్తానని చెప్పి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే! ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే కాంగ్రెస్ పార్టీఅరిచేతుల వైకుంఠం చూపించారు. కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్ పైన ముసలి కన్నీరు కారుస్తూ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వగానే రైతులను మర్చిపోయిన ఘనత కమ్యూనిస్టు పార్టీ దేనని పదే 10 ఊకదంపుడు ఉపన్యాసలే గాని రైతులకు న్యాయం చేయలేని పార్టీలు ఇవేనా అని అన్నారు.

# చిగురుమామిడి రైతు సంఘం మండల అధ్యక్షుడిగా కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి..
### కార్యదర్శిగా గోలి బాపిరెడ్డి..



చిగురుమామిడి మార్చి 22 ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభను శనివారం నిర్వహించారు.ఈ మహాసభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతు సంఘం నాయకులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రైతు సంఘం మండల అధ్యక్షులుగా మండలంలోని ఓగులాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి,మండల కార్యదర్శిగా గోలి బాపిరెడ్డితోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ రైతు సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేస్తూ, రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ గ్రామాన రైతు సమస్యలను తెలుసుకుంటామని గ్రామ, మండలంలోని రైతు సంఘాన్ని బలోపేతం చేస్తామని వారు చెప్పారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న రైతులందరికీ,పార్టీ కార్యకర్తలకు నాయకులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.వీరి ఎన్నిక పట్ల మండలంలోని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు..

# బాల నేరస్తుడికి సమాజ సేవా శిక్ష.!
### -ఎస్సై సాయి ప్రశాంత్-



నల్గొండ/తిప్పర్తి మార్చి:22 (తెలంగాణ వాణి ఆర్.సీ.)

తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని 2023లో నమోదైన జె.సి.సి.నెం.56/2023 కేసులో మాదాసు శివ అనే బాల నేరస్తుడికి బాలల న్యాయ మండలి శిక్ష విధించినట్లు తిప్పర్తి మండల ఎస్సై సాయి ప్రశాంత్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 324 కింద నమోదైన ఈ కేసులో బాలల న్యాయ చట్టం 2015 లోని సెక్షన్ 18 (1)(సి) ప్రకారం ఈ తీర్పు వెలువడింది.శిక్షలో భాగంగా మాదాసు శివ రెండు నెలల పాటు ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సామాజిక సేవ చేయాలని,అతను వైద్య సిబ్బందికి సహాయం అందించాలని ఈ శిక్ష బాల నేరస్తుడిలో బాధ్యత పెంపొందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు.

# ప్రజా పాలన పేరుతో డబుల్ గేమ్ ఆడుతున్న ప్రభుత్వం
### సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



పెద్దపల్లి ప్రతినిధి ,మార్చి 22 (తెలంగాణ వాణి)

సుల్తానాబాద్ వివిధ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు చేస్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం రోజున సుల్తానాబాద్ సిఐటియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా వివిధ రంగాల కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నారు ఈ ధర్నాలకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అనుమతిస్తూ మరొకవైపు జిల్లాలో మండల యూనియన్ స్థాయిలో ఉన్న నాయకులను కార్యకర్తలను అనుబంధ సంఘాల కార్మికులను అర్ధరాత్రులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధిస్తున్నారు. ఈ అక్రమ అరెస్టు లా ను ఖండిస్తూ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు వివిధ రంగాల్లో నిరసన వ్యక్తం చేస్తుందని అన్నారు ప్రజా పాలన పేరుతో పర్మిషన్ ఇస్తూ దొంగ చాటున అరెస్టు చేసి పోరాటాలు ఆపాలని కుచిత బుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం డబుల్ గేమ్ ఆడుతుంద ని అన్నారు ఇలాంటి చర్యలతో కార్మిక వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అబస్ ఫాలవుతుందని అన్నారు ఇప్పటికైనా ఈ తప్పుడు పద్ధతులను మానుకొని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో వివిధ రంగాల కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు లేకుంటే రాబోయే రోజుల్లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వ మే బాధ్యత వహించాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య , వివిధ సంఘా ల నాయకులు మాతంగి రాజమల్లు , ఎన్ బ్రహ్మచారి , పూసల సంపత్ ,బండారి స్వామి, మొండయ్య, బండారి తిరుపతి, వీర గోని కిరణ్ గౌడ్ సతీష్ , శ్రీనివాస్ ,పర్వతాలు, నారాయణ ,లక్ష్మి రాజ , ప్రణయ్ రాజు ,రాజేష్ ,విలాస్ ,దుర్గ మహేందర్, ప్రభాకర్ ,సంపత్ ,కుమార్, రవి ,మనోహర్ ,మల్లేష్ ,వేణు ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఉస్మానియా యూనివర్సిటీలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా విధించిన ఆంక్షలను ఎత్తివేయాలి
### కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



సంగారెడ్డి :నారాయణఖేడ్ మార్చ్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలను నిషేధిస్తూ వైస్ ఛాన్సలర్ జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకొని యూనివర్సిటీ ప్రజాస్వామిక హక్కులను రక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు, సంగారెడ్డి లో జరిగిన సమావేశంలో అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఉపసంహరించుకోవాలని విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు మద్దతు ఉస్మానియాకు దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు యూనివర్సిటీలలో సమస్యలపై నినదించే శక్తుల గొంతులు నొక్కేయ్యడమేనని చెప్పారు ఆ సర్క్యులర్ రాజ్య స్ఫూర్తికి విద్దూరంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం, వామపక్ష పోరాటాలు, విద్యార్థుల సమస్యలపై జరిగిన పోరాటాల పురిటిగడ్డగా వెలుగొందిందన్నారు మహనీయుల జయంతులు వర్ధంతులు సామాజిక న్యాయంకోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా అనేక భావాలపై చర్చలు జరుగుతున్న కేంద్రంగా ఉందన్నారు అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల్లో అన్యాయం జరిగిందన్న అంశాలపై నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యం చేసే కేంద్రంగా వున్న చరిత్ర కల్గిన యూనివర్సిటీగా ఉన్నదన్నారు నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. విద్యార్థుల వాక్ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను హరించే విధంగా వున్న ఈ అప్రజాస్వామిక సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు.యూనివర్సిటీలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించే విధంగా చూడాలని కేవీపీఎస్ డిమాండ్ చేస్తున్నదన్నారు..ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ రాజు సంతోష్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, మల్లేశం దాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువత జీవితాలను నాశనం చేస్తున్న అక్రమ బెట్టింగ్ యాప్స్
### వీటిని పూర్తి స్థాయిలో నిషేదించాలి మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్



కోరుట్ల టౌన్ మార్చ్22(తెలంగాణ వాణి)

కోరుట్ల పట్టణంలోని మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ మాట్లాడుతూ యువత ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ ద్వారా జీవితాలు నాశనం చేసు కుంటున్నారు అని చాలా వరకు యువత విద్యార్థులు తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలని ఉద్దేశ్యంతో అక్రమ బెట్టింగ్ యాప్స్ ద్వారా చాలా వరకు ఆర్థికంగా నష్టపోయి అప్పులపాలు అవుతున్నారు అని మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకొంటున్నారు అని తెలిపారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ ఉపయోగిస్తూ గేమ్స్ ఆడుతూ అన్నిరకాలుగా నష్టపోవడంతో ఆత్మహత్యలకు కారణం అవుతున్నవి. ఇప్పటివరకు దేశంలో చాలా వరకు కేవలం బెట్టింగ్ కారణంగానే ఆత్మహత్యలు చేసుకున్నా సంధర్భాలు కూడా ఉన్నాయి.అక్రమ బెట్టింగ్ సైట్లు,లింక్స్,యాప్స్ ప్రమోట్ చేసిన సినీపరిశ్రమకు సంబంధిత ప్రముకులు,ఇతర వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలనీ అన్నారు.యువత అక్రమ బెట్టింగ్ అప్లికేషన్స్ డౌన్లోడ్ చేయవద్దు అని వాటి ఉచ్చులో పడి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దు అని సూచించారు.యువత బెట్టింగ్ ప్రకటనలకు దూరంగా ఉండాలని తెలిపారు.పోలీస్ అధికారులు దృష్టి సారించి యువత అక్రమ యాప్స్ బారిన పడకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని అని కోరారు.

# లిక్కర్ దొంగలంతా ఒటయ్యారు

- చెన్నైలో ఆ రెండు పార్టీలు ఒక్కటైనయ్
- చెన్నైలో జరిగేది డీలిమిటేషన్ సమావేశం కాదు...
- చంబల్ లోయ ముఠా సమావేశం.
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.



కరీంనగర్ బ్యూరో మార్చి 22 (తెలంగాణ వాణి)

డీలిమిటేషన్ పేరుతో చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగేది దొంగల ముఠా సమావేశమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. "ఆ సమావేశంలో పాల్గొనే పార్టీలు లిక్కర్ దందాతో దొరికినోళ్లే. స్టాలిన్ ప్రభుత్వం కూడా రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది. ప్రజలు స్టాలిన్ ప్రభుత్వంతో విసిగిపోయారు. తెలంగాణలోనూ అవినీతి పాలన, 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలవల్ల జనం కాంగ్రెస్ అంటేనే ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో చేసిన అవినీతి స్కాంల నుండి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తోందన్నారు. రెండు పార్టీలు ఒక్కటేననే విషయం మరోసారి రుజువైందన్నారు. ఆయా పార్టీలన్నీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై బురదచల్లుతూ స్వార్ధ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అసలు డిలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. గైడ్ లైన్స్ కూడా రూపొందించిన అంశంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గు చేటన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్ పార్టీల తీరు 'ఆలు లేదు..చూలు లేదు..అల్లుడి పేరు సోమలింగం"అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. శనివారం కరీంనర్ లోని చామనపల్లిలో బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో జరుగుతున్న డీలిమిటేషన్ మీటింగ్ తీరును తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడే దానిపైనే చెన్నైలో స్టాలిన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసిన విషయాన్ని సంజయ్ గుర్తు చేశారు. డీలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేశారు. గైడ్ లైన్స్ కూడా వెలువడని అంశంపై ఏది పడితే అది మాట్లాడుతూ దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దక్షిణాదిలో వికసించేది కమలమేనని ఉద్ఘాటించారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు చేపట్టబోతున్నానంటూ జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని చెప్పారు. "నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను. జాతీయ నాయకత్వం, మోదీ నాకు కేంద్ర మంత్రి బాధ్యతలు అప్పగించారు. మీడియా, సోషల్ మీడియాలో జరిగే ప్రచారాన్ని నమొద్దు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదే. ఎందుకంటే జాతీయ నాయకత్వం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పని"అని పేర్కొన్నారు.తాను గతంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశానని చెప్పుకొచ్చారు. 8 ఎంపీ, 8 ఎమ్మెల్యే, 3 ఎమ్మెల్సీ సీట్లతో బీజేపీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు.కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. "మహారాష్ట్ర ఎన్నికల టైంలో ఇట్లనే మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంచులు పంపి ఇట్లనే మాట్లాడారు. ఏమైంది. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇయాళ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నడు. మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల"అని వ్యాఖ్యానించారు.


# కార్మిక వర్గం పై ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపాలి



నారాయణఖేడ్ మార్చి 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

అసంఘటితరంగా కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ఇంద్ర పార్కు వద్ద తలపెట్టిన ధర్నాను అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా అసంఘటిత రంగ కార్మికులను సిఐటియు నాయకులను అక్రమ అరెస్టులను నిరసిస్తూ నారాయణఖేడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ లతో నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం, మేము ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తాం, మాది ప్రజా ప్రభుత్వం మేము పాలకులము కాదు సేవకులమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయలేదు అని వారు మండిపడ్డారు, తెలంగాణ రాష్ట్రంలో సుమారు కోటి మంది అసంఘటితరంగా కార్మికులు ఉన్నారు, ప్రధానంగా భవన నిర్మాణం, హమాలి, ట్రాన్స్పోర్ట్, బీడీ రంగా కార్మికులకు సామాజిక భద్రత చట్టం తీసుకురావాలని వారు కోరారు,హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, బీడీ కార్మికులకు జీవన భృతి కనీస వేతనాలు జీవో విడుదల చేయాలని, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించి బోర్డ్ నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, 11.5 లక్షల మంది కార్మికులకు బోడే స్వయంగా కార్డులను రెన్యువల్ చేయాలి అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని అన్నారు, ప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు, రవాణా రంగ కార్మికులకు వెల్లి పేరు బోర్డు ఏర్పాటు చేసి కార్మికులుగా గుర్తించాలని అన్నారు, ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం 12000 రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగింది. అయినా నేటికీ అది అమలు కాకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరారు లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సతీష్ మైపాల్ నర్సింలు సంజీవులు కెవిపిఎస్ నాయకులుకోటారి నర్సింలు గణపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భూగర్భ జలాల పై అవగాహన



కోహెడ:మార్చి 22(తెలంగాణ వాణి విలేకరి)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామంలో భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో ఆదరణ సేవా సమితి ఎన్ జిఓఎస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం గ్రామంలోని రైతు వేదిక యందు రైతులకు భూగర్భ జలాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు భూగర్భ జల ఏడి నాగరాజు మాట్లాడుతూ ఎండాకాలం వలన రైతులు పంట పొలాల్లో నీటికి ఇబ్బంది పడతా రు అదేవిధంగా ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా నీటి నిల్వలను పెంచుకునే విధంగా వాటర్ పౌండ్లను పొలాల వద్ద ఏర్పాటు చేసుకోవాలి అదేవిధంగా నీరు పడని బోరుల లో నీరు ఎండిన బావులలోనీటి నిలువలు తక్కువ ఉన్న ప్రాంతాలలో వర్షపు నీటిని మళ్లించుకుని నిలువ ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలి ముఖ్యంగా పంట పొలాల బావుల వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని నీటిని బావిలో పడే విధంగా ఏర్పాటు చేసుకోవాలి ఈ విధంగా రైతులు నీరును సవ్యంగా ఉపయోగించుకోవడం వల్ల నీటి విలువలు పెరగడంతో పాటు నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవచ్చును అని వారు అన్నారు.ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవి మాట్లాడుతూ రైతులకు నీరు లేనిదే రైతు పంట పండించలేరు కాబట్టి నీటి ఉపయోగాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నీటి నిల్వల కోసం భూగర్భ జల శాఖ వారి ఆదేశాలను అనుసరించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాముల పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముంజ మంజుల శ్రీనివాస్ గౌడ్,అధికారులు ఎఇఓ రాకేష్,సాగర్, శ్రీనివాస్ గౌడ్,గుంజపడుగు హరిప్రసాద్, విఓఏ భవిత,సరోజ,ఎఓ సతీష్, పంచాయతి సెక్రటరీ జగన్మోహన్, అనుష,సాగర్,పాజీయా,సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వినాయకుల ముందస్తు అరెస్ట్



నారాయణఖేడ్: మార్చి 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

హెచ్ సి యు, భూముల వేలం వేయొద్దనీ బి ఆర్ఎస్వి, నారాయణఖేడ్ డివిజన్ నాయకులు నరేష్ చింటూ అన్నారు.శనివారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వవిద్యాలయంలో సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయొద్దని సర్క్యులర్ ఇవ్వడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులతో న్యాయమైన పోరాటాలు ఆపలేరని అన్నారు. భూముల వేలం పాట ఆపకపోతే ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామన్నారు.

# ఇంటి పన్ను వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎంపీ ఓ

ధర్మారం: మార్చి 22 (తెలంగాణ వాణి విలేఖరి)

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మార్చి 31 వరకు పెండింగ్ లో ఉన్న ఇంటి బకాయిలను పూర్తిస్థాయిలో వసూల్ చేయుటకు శనివారం రోజున ధర్మారం మండల పంచాయతీ అధికారి కే రమేష్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ వార్డులలో మూడు గ్రూపులుగా తిరుగుతూ ఇంటి పన్నుల వసూల్ చేశారు.ఒకే రోజు 62950 రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు. వసూల్ అయినా రూపాయలను పంచాయతీ కార్యాలయానికి జమ చేయనున్నామన్నారు, ధర్మారం గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు కట్టడానికి స్వతహాగా ముందుకు రావాలని కోరారు. ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటి పన్నుల వస్తువులలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్ బకాయిలను వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మారం పంచాయతీ కార్యదర్శి కుడిక్యాల రవి, కారోబార్ దేవి కిరణ్,సిబ్బంది బోరకుంట మల్లయ్య, శ్రీనివాస్, మల్లేశం, ఇతర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మాట్లాడిన ఖేడ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి.



నారాయణఖేడ్ మార్చి 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

నారాయణఖేడ్,నల్ల పోచమ్మ టెంపుల్ మహారాష్ట్ర, కర్ణాటక బోర్డర్ లో ఉంది. దీనికి రోజు రెండు వేల మంది భక్తులు వస్తూ ఉంటారు. జాతర జరిగే సమయాల్లో 2 లక్షల మంది వరకు భక్తులు వస్తూ ఉంటారు. ఇది మంజీరా నది తీరాన వెలిసి ఉంది. అక్కడనే ఒక సంగమేశ్వర శివాలయం టెంపుల్ కూడా ఉంది. అక్కడ మాజీరా నది బ్యాక్ వాటర్ కూడా సమృద్ధిగా పారుతుంది. అక్కడ గవర్నమెంట్ ఫారెస్ట్ ల్యాండ్ వంద ఎకరాల వరకు ఉంది. మంత్రి గారికి ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది. మెదక్ చర్చి 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. బీదర్ పోర్ట్ కూడా 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. మంజీరా పరివాహక ప్రాంతంలో చాలా టెంపుల్ ఉన్నాయి. వాటర్ స్పోర్ట్స్ కూడా మంచి అవకాశం ఉంది. రి చేర్స్ కూడా మంచి అవకాశం ఉంది టెంపుల్ బోటింగ్ టూరిజం వాటర్ సోర్సెస్ కు మంచి అవకాశం ఉంది. ఈ డెవలప్మెంట్ కు రూ.10 నుండి 15 కోట్లు ఇస్తే మ వెనుకబడిన నియోజకవర్గం అన్ ఎంప్లాయ్మెంట్ ఉన్న మా నియోజకవర్గాన్ని టూరిజం కూడా డెవలప్ అవుతుంది. నిరుద్యోగ అవకాశం కూడా తీరిపోయే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు మీద ప్రజలకు చాలా మేలు జరుగు తోంది అన్నారు. దీని పొందుపరిచి కచ్చితంగా తమ ద్వారా మంత్రికి కోరుకుంటున్నాను పక్కన అందోల్, నియోజకవర్గం కూడా ఉంది నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన విషయం బసవేశ్వర ప్రాజెక్టు కూడా అట్రాక్షన్ పాయింట్గా ఏర్పడబోతోంది. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకుపోతున్నాను. మా వెనుకబడిన ప్రాంతానికి అధిక నిధులు ఇచ్చి ఆదుకుంటారని మీ ద్వారా తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు.




## నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయండి

హైదరాబాద్/ శేరిలింగంపల్లి మార్చి 23(తెలంగాణ వాణి విలేఖరి )

శేరిలింగంపల్లి వరల్డ్ వాటర్ డే సందర్భంగా కొండాపూర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో నీరు పొదుపు ఇంకుడుగుంతలు అవసరం నీటిని వృధాతగ్గించడంబోవు రోజులలో నీటి కష్టాలు ఎలా ఎదుర్కోవాలనే అంశం పై వాటర్ వర్క్స్ సిబ్బంది అవగాహనా సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీ ఎం రాజేష్డి జీ ఎం శరత్ రెడ్డి కొండాపూర్ డివిజన్ మేనేజర్ సందీప్ డోయేన్స్ మేనేజర్ విక్రమ్ రెడ్డి ఏ బి సి బ్లాక్ అసోసియేషన్ వారు కత్తుల శివకుమార్ జగన్మోహన్ రెడ్డి ప్రసాద్ రావు డాక్టర్ మల్లేష్ శ్రీరాంనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు

## జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం

### మందుల స్టోర్ రూమ్ లో చెలరేగిన మంటలు

ఆందోల్: మార్చి 22(తెలంగాణ వాణి ప్రతినిధి)

సంగారెడ్డి జిల్లా జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆసుపత్రి ప్రాంగణంలోని మందుల స్టోరీ కి రూమ్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చేరేగాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది ఘటనస్థలికి చేరుకొని మంటలు ఆర్పి ప్రయత్నం చేశారు. దహనంలో పంపించిన మంటలలొ స్టోర్ చేసిన మందులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. భారీగా నష్టం సంభవించింది. ఆసుపత్రిలోని రోగుల గదులకు కొంచెం దూరంగా ఈ స్టోర్ ఉండడంతో రోగులకు పెను ప్రమాదం తప్పింది.

## ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వీడ్కోలు.

### ప్రజలకు సేవ చేయడం ఒక అదృష్టంగా భావించాలి.

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.



కరీంనగర్ బ్యూరో

మార్చి 22 (తెలంగాణ వాణి)

ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వీడ్కోలుప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ప్రజలకు సేవలందించడం అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ శిక్షణ ఇక్కడ పూర్తిచేసుకొని హైదరాబాద్ వెళ్తున్నందున జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... ఆలిండియా స్థాయిలో ర్యాంకు సాధించిన ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు కలిగిన జిల్లాకు రావడం, ఇక్కడ శిక్షణ పొందడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఎక్కడ, ఏ స్థాయిలో ఉన్నా కరీంనగర్ జిల్లాను మరవద్దని కలెక్టర్ కోరారు. దిశ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ఎంచుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసేదాకా వదలని అధికారిగా అజయ్ యాదవ్ నిలుస్తారని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విధి నిర్వహణలో భాగంగా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించారని పేర్కొన్నారు. సాఫ్ట్ స్కిల్స్, టెక్నాలజీ పై అపారమైన అనుభవం ఉందని తెలిపారు. జిల్లా అధికారులతో మమేకమై క్షేత్రస్థాయిలో అనేక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ ఒక సీనియర్ కలెక్టర్ నేతృత్వంలో పని చేయడం వల్ల పరిపాలనాపరమైన అనేక విషయాల పట్ల అవగాహన వచ్చిందని తెలిపారు. శిక్షణ కాలంలో కలెక్టర్ తనకు ఎన్నో విషయాల్లో సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించారని అన్నారు. విలువైన సమాచారం, అవగాహన కల్పించిన జిల్లా అధికారుల సహకారం ఎప్పటికీ మరువలేనని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సహా పలువురు అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పెయి, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ వైద్య నిపుణులకు సమీక్ష సమావేశం

### - డా.,జి, అన్న ప్రసన్న కుమారి



పెద్దపల్లి ప్రతినిధి: మార్చి 22 (తెలంగాణ వాణి)

పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం రోజున జిల్లాలో మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ఫెగ్రెన్సీ యాక్ట్- 1971 ప్రకారం అనుమతి పొందిన( అక్రిడేషన్) ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క స్త్రీ వైద్య నిపుణులకు సమీక్ష సమావేశం ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి ,అన్న ప్రసన్న కుమారి నిర్వహించారు జిల్లాల్లో 12 ఆస్పత్రులకు మాత్రమే అనుమతి ఉన్నది అందులో ఒకటి ఈ మధ్యనే సీజ్ చేశారు ఈ చట్ట ప్రకారం కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి ఇచ్చారు గర్భవతి ప్రాణంకు ప్రమాదం అయినప్పుడు గర్భవతికి మానసిక మరియు శరీరక ఆరోగ్యం కు హాని ఉన్నప్పుడు అంగవైకల్యం గలబిడ్డ పుట్టే అవకాశం ఉన్నప్పుడు బలత్కారానికి గురి అయి గర్భం దాల్చినచో కుటుంబ నియంత్రణ పద్ధతులు ఫెయిల్ అయినప్పుడు మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి కలదు. ఈ ఆస్పత్రులు తగిన రికార్డ్స్ రిపోర్ట్స్ నిర్వహణ చేయాలి గర్భ శ్రావ%శీ% పొందిన మహిళ యొక్క వివరాలను బహిర్గతం చేయరాదు మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ (అమెండ్ మెంట్) 2021 ప్రకారం గర్భస్రావాలు చేయుటకు గర్భ కాలమును 20 వారాల నుండి 24 వారాల వరకు పెంచారు కానీ ఇద్దరు స్త్రీ వైద్య నిపుణుల అనుమతి (కాన్సెంట్) ఉండాలి అని అన్నారు ఈ చట్ట ప్రకారం వివాహం అయిన వారికి కానీ వారికి కూడా గర్భస్రావం చేయవచ్చు కానీ మేజర్ అయి ఉండాలి మహిళ మైనర్ లేదా మానసిక స్థితి సరిగా లేనప్పుడు గార్డియన్ ల యొక్క అనుమతి తీసుకోవాలి పై కారణాలు కాకుండా మరియు గర్భస్థ శిశువులింగ ఎంపిక చేసిన లేదా వారికి గర్భ శ్రావ%శీ% చేసిన ఎడల చట్ట ప్రకారం శిక్ష అర్హులు అవుతారని హెచ్చరించారు ప్రతి నెల సంబంధి తా రిపోర్టులు కార్యాలయా%శీ%కు పంపించాలి అని అన్నారు

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్లు



కరీంనగర్ బ్యూరో మార్చ్ 22 (తెలంగాణ వాణి)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పదవ తరగతి పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్లు సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో కలెక్టర్లు విస్తృతంగా జిల్లా కేంద్రాలలో పదవ తరగతి పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేశారు.సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు.. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.కరీంనగర్లో పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. కరీంనగర్ ముఖరంపురలోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోటలోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యూలేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## కంగ్టి లిటిల్ స్టార్ పాఠశాల పనేండవ వార్షికోత్సవం

### మంత్రముగ్ధులను చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ వేషధారణ

### లిటిల్ స్టార్ యాజమాన్యం చంద్రకాంత్ గౌడ్



సంగారెడ్డి,కంగ్టి,మార్చ్ 22,( తెలంగాణ వాణి ప్రతినిధి )

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని లిటిల్ స్టార్ పాఠశాల పన్నెండవ వార్షికోత్సవాన్ని శనివారం బసవ ప్రదీప్ ఫంక్షన్ హాల్ లో చదువుల తల్లి సరస్వతి మాత ప్రతిమాను పూజించి దీపారాధనతో చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ఐ విజయ్ కుమార్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జీవిస్తున్న ఈ ప్రపంచంలో అన్నిటికీ మూలం మూలాధారం, చదువే అని అన్నారు. చదువుకునే పిల్లలు నేటి సమాజంలో స్మార్ట్ ఫోన్ వాడకుండా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యను అభ్యసించే విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని అన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ, సర్వసభ్య సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రథమంగా తల్లి దైవంగా, ద్వితీయంగా తండ్రి దైవంగా,తృతీయంగా విద్యాబుద్ధులను బోధించే పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే దైవమని అన్నారు. పాఠశాలలో బోధించిన బోధనలను శ్రద్ధ బుద్ధులతో అభ్యసించినట్లయితే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉంటాయని అన్నారు. చదువుతోనే సర్వసభ్య సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు, ఉన్నతమైన పదవులను, ఉన్నతమైన ఉద్యోగాలను, పొంది ఉన్నతంగా బ్రతికే అవకాశం ఉంటుందని అన్నారు.పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి వీక్షించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనలతో,చత్రపతి శివాజీ మహారాజ్ వేషధారణతో మంత్రముగ్ధులను చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు, విద్యార్థుల సంరక్షకులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో భారీ నష్టం.!

జగిత్యాల/బుగ్గారం: మార్చి23( తెలంగాణ వాణి విలేకరి)



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పరిసర గ్రామాల్లో శుక్రవారం రాత్రి అకాల వర్షం కురిసింది,ఈదురు గాలులకు వర్షం తోడై పెద్ద మొత్తంలో భారీ వర్షం కురవడంతో రైతుల మొక్కజొన్న పంటలు చేతికి రాకుండా నేల మట్ట మయ్యాయి.ఎకరాల కొద్దీ పంటనష్టం కావడంతో రైతులు కన్నీరు కారుస్తున్నారు.బుగ్గారం మండలం కేంద్రంలో కప్పల నరేష్ అనే రైతు మూడు ఎకరాల మొక్కజొన్న కేతిరెడ్డి అనే రైతుది నాలుగు ఎకరాల మొక్కజొన్న,పొలం పెల్లి పోషన్నది కొంత,పోలంపల్లి మల్లేశంది ఇలా అనేక మంది రైతులకు మొక్కజొన్న పంటతో పాటు మామిడి తోటలకు నష్టం వాటిల్లింది.జరిగిన నష్టంపై ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులచే సర్వే చేపట్టి నష్టపరిహారం చెల్లించాలని వాపోతున్నారు.

### ఎల్లమ్మ దేవాలయ భూమిని ఎవరు ఆక్రమించిన

# ప్రాణ త్యాగలకు సిద్ధం...!

### హుస్నాబాద్ శాసనసభ్యులు

### మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు తగదు...

### భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి




హుస్నాబాద్, మార్చి 22తెలంగాణ వాణి రూరల్ ప్రతినిది

హుస్నాబాద్ పట్టణంలో కాకతీయ కాలముల నుండి వెలసిన ఎల్లమ్మ దేవాలయానికి సంబందించిన భూములను కుహనా రాజకీయ నాయకులు మతఛాందస్తవాదులు ఏదో ఒక రెవెన్యూ లోపాన్ని అడ్డుపెట్టుకొని దేవాలయ భూముల్ని ఆక్రమించుకుంటామనడం వారి అవివేకానికి నిదర్శనం, ఈ ఎల్లమ్మ దేవాలయానికి ఎలాంటి సంబంధం లేకున్నా హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ ని అర్థరహితంగా విమర్శించడం మంత్రి కి ఉన్నా మంచి పేరును బదనాం చేయడానికి తప్ప మరోటి కాదు, కుహానా రాజకీయ నాయకులతోపాటు మతఛాందస్తవాదులు ఆరోపణలు చేయడం సరికాదని దేవాలయ భూమిని ఎవరు కూడా ఆక్రమించిన ప్రాణాలకు తెగించైనా ఎల్లమ్మ దేవలయ భూమిని కాపాడుకుంటామని భారతీయ కిసాన్ సంఘ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు,మా తాతలు తండ్రుల నుండి ఎల్లమ్మ దేవాలయ భూమి, చుట్టూ గతంలో ఎడ్లబండ్లు తిరుగుతూ ఎడ్ల బండ్లు తిరిగిన చుట్టుప్రక్కల కూడా దుకాణాలు ఏర్పాటు చేసుకునే అంత వీలుగా విశాలమైన భూమి ఉండేది కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలతో దానిని మాభూమి అనుకుంటూ రాజకీయం చేసి కబ్జా చేసిన విషయము హుస్నాబాద్ ప్రజలందరికీ తెలిసిందే కానీ దానినే అలుసుగా చేసుకొని ఒక ముస్లిం సంస్థ నాయకుడు గతంలో వారికి భూమి ఉన్నదని ఆ భూమి దేవాలయ భూమిలో ఉన్నదని హైకోర్టులో వేసిన తర్వాత హైకోర్టు ఎలా చెప్తే అలా నడుచుకోవాలి తప్పితే దానికి కొంతమంది కుహనా రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు మద్దతు పలుకుతూ దేవాదాయ భూమిని ఆక్రమించుకుందామని చూస్తున్నారు దేవాదాయ భూమి పైన ఎవరికి కూడా హక్కులు లేవు గతంలో ఉన్నట్టు ఇప్పుడు కూడా మోకా పైన భూమి ఉన్నది రెవెన్యూ, లోటుపాట్లతో వారు వారి యొక్క రికార్డులు నమోదు చేసుకొని హైకోర్టులో దాఖలు చేస్తే దానికి మంత్రి కి ఏమి సంబంధము అతను హుస్నాబాద్ కు సంబంధించిన శాసనసభ్యులు కానీ ఎవరికి కూడా వత్తాసు పలకడం లేదు కేవలం అతనిని బదనాం చేస్తేనే మేము దర్జాగా కబ్జా చేయొచ్చులే ఆలోచనతో కుహనా రాజకీయ నాయకులు, ముస్లిం నాయకులు కు వత్తాసు పలుకుతున్నారు,హైకోర్టులో పిటిషన్ దారు దేవాదాయశాఖ వారు లీగల్గా చూసుకుంటారు, కాని మంత్రి కి ఏమి సంబంధము ఇలాంటి చౌకబారు ఆరోపణలు మానుకోవాలి ఎల్లమ్మ దేవాదాయ భూమిని ఏం మాత్రం కూడా కబ్జా చేసిన హిందూ సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు.



## రక్షణ శాఖలో ఆడిటర్ గా ఉద్యోగం సాధించిన సుభాష్ కి ఘన సన్మానం

మునుగోడు/సంస్థాన్ నారాయణపురం (తెలంగాణ వాణి ఆర్సీ)

సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన ఏలే నరసింహ పారిజాతల కుమారుడు ఏలే సుభాష్ చంద్ర బోస్ కేంద్ర రక్షణ శాఖలో ఆడిటర్ గా ఉద్యోగం సంపాదించుకోన్న సందర్భంగా శ్రీ మార్కండేశ్వర దేవాలయం కమిటీ కార్యవర్గం శనివారం దేవాలయంలో సుభాష్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి తనకంటూ ఆదర్శప్రాయమైన ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకోవాలని అది కేవలం క్రమశిక్షణ గల జీవితంతో సాధ్యమవుతుందని అన్నారు.అంతే కాకుండా నేటి యువతకు వారు ఎంతో స్ఫూర్తి అని తెలిపారు.ప్రతి విద్యార్థి పేదరికాన్ని పక్కకు పెట్టి దృఢ సంకల్పంతో అహర్నిశలు కష్టపడితే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయం అధ్యక్షులు సూరపల్లి కుచేల్ ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య మిర్యాల రాజరత్నం ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేశం కోశాధికారి ఏలే నర్సింహా,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శులు మాకం శ్రీనివాసులు కర్నాటి నవీన్ కుమార్ కార్యవర్గ సభ్యులు మాకాం యాదగిరి గంజి రాములు దోర్నాల అంజయ్య సూ రపల్లి రాములు, సింగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పిల్లవాడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను ను ఉపయోగించుకోవాలి



బోథ్, మార్చ్ 22(తెలంగాణ వాణి విలేకరి):

బోథ్ మండల కేంద్రంలో గల నాగభూషణం హై స్కూల్ లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేసి వాటి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ మాట్లాడుతూ ఈ పిల్లందరూ సామాజిక అంశాల పట్ల అవగాహన పెంచుకొని పిల్లలు జాగరూకతతో ఉండాలని ప్రతీ ఒక్కరూ బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు భూమి పూజ చేసిన

### -బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్!

బోథ్,నేరదిగొండ మార్చ్ 22(తెలంగాణ వాణి విలేకరి):

శనివారం నేరడిగొండ మండలం లోని కొర్టికల్ బి,కోర్టికల్ కె,లింగట్ల గ్రామ పంచాయతీ పరిదీ లో ఎన్ఆర్ఈజీస్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఆయనకు గ్రామస్తులు శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 12 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వీరి వెంట మండల అధ్యక్షులు%డ% బోథ్ మార్కెట్ వైస్ ఛైర్మన్ ఆడే వసంత్,నాయకులు ఏలేటి రాజు రెడ్డీ, బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ్ సింగ్ , బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కైలాష్, కెవల్ సింగ్,కర్తర్ సింగ్,ప్రేమ్ సింగ్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎల్పీఓ

ఎల్లారెడ్డి మార్చి21 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజకవర్గ ము లోని నాగిరెడ్డి పెట్ మండల పరిధిలోని చీనూర్ గ్రామ పంచాయతీ లో గల నర్సరీని ఎల్లారెడ్డి డిఎల్పీఓ బి. సురేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇన్స్పెక్షన్ లో భాగంగా నర్సరీ, క్రిమిటోరియం,కంపోస్ట్ షెడ్,కమ్యూనిటీ ప్లాంటేషన్ సైట్లను సందర్శించి, మేనేజ్ వర్క్ సైట్ లో కూలీలతో అంతర్జాతీయ మంచినీటి దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా మహిళా వాచర్ కు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎక్బాల్ మృతి

### నివాళ్ళు అర్పించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు



ఎల్లారెడ్డి మార్చి21 తెలంగాణ వాణి ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు ఏక్బాల్ గారి మరణ వార్త తెలిసిన వెంటనే వారి స్వగ్రామానికి చేరుకొని వారి పార్థివదేహానికి మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గౌరవ ఏనుగు రవీందర్ రెడ్డి నివాళ్ళు అర్పించారు. వీరితోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు , ప్రతాప్ సింగ్ రాథోడ్ , నందు పటేల్ , కమలాకర్ రెడ్డి , మల్లాపూర్ సతీష్ , మంత్రి గణేష్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

## నిజాయితీని చాటుకున్న

### స్టార్ స్విమ్మింగ్ పూల్ యజమాని బోర్లం దడిగే అహ్మాద్



ఎల్లారెడ్డి మార్చి21 తెలంగాణ వాణి ప్రతినిధి

గత కొద్ది రోజుల క్రితం బాన్సువాడ మండలం బోర్లం గ్రామ శివారు కొయ్యగుట్ట సమీపంలోనిస్టార్ స్విమ్మింగ్ పూల్ వద్ద స్నానం చేయడానికి వచ్చిన కస్తమర్ది గోల్డ్ పోవడంతో కడుగుతున్నప్పుడు స్విమ్మింగ్ పూల్ లో దొరకగా వారిని పిలిచి నిజాయితీగా సుమారు (ఒకమాసం నర గోల్డ్ )మరియు వర్ని మండల్ చింతల్ పెట్ తాండ గ్రామ నివాసి అయిన శివాజీ గారి మూడు తులాల వెండి బ్రాస్లెట్ స్విమ్మింగ్ పూల్ లో పోవడంతో దానిని గుర్తించి తిరిగి యజమానికి అప్పగించి నిజాయితీ మరో మారు చాటుకోవడం జరిగింది ఈ వస్తువులను బాన్సువాడ లోని సాయిబాబా ఆలయ కమిటీ మరియు దుర్గ మాత ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో పోగొట్టుకున్న వ్యక్తి నితిన్ చారికిపిలిచినిజాయితీగాఅప్పగించడం జరిగింది నిజాయితీని చాటుకున్న స్విమ్మింగ్ పూల్ యజమాని అయినటువంటి దడిగ హైమద్ను ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ మోతిలాల్ నాయక్ మాజీవార్డ్ మెంబర్ లింగం సంతోష్ గుప్తా స్విమ్మింగ్ పూల్ నిర్వాహకుడు దడిగేనిసార్ ,దడిగే హైమద్ , మహబూబ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## విహెచ్పి, భజరంగదళ్ ఆధ్వర్యంలో డిఎస్పీ కి ఘన సన్మానం

ఎల్లారెడ్డి మార్చి21 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి డిఎస్పీ యన్ శ్రీనివాసరావు ని ఎల్లారెడ్డి ప్రఖండ విహెచ్పి బజరంగ్ దళ్ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా విశ్వహిందూ పరిషత్ గోరక్షక్ తులసి దాస్, విహెచ్పి సంఘటన మంత్రి వినోద్ కుమార్ ఎల్లారెడ్డి ప్రఖండ అధ్యక్షులు నవీన్, సేవా ప్రముఖ్ హరిబాబు, ఎల్లారెడ్డి బజరంగ్ దళ్ సంయోజక్ భరత్, కార్యకర్తలు లు మోహన్, యాదగిరి, ప్రకాష్,అకాష్, శంబూ, అఖిల్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లె పల్లెన బి సి జెండా ఎగురవేస్తాం

మందమర్రి టౌన్ మార్చి 22 (తెలంగాణ వాణి విలేకరి)

గ్రామ గ్రామాన సంస్థాగత నిర్మాణం చేపట్టి బీసీల ఉద్యమ పోరాటాన్ని బలో పేతం చేస్తామని, పల్లె పల్లె న బీసీ జెండాను ఎగురవే స్తామని బీసీ ఆజాది ఫెడ రేషన్ కార్యనిర్వహక అధ్య క్షులు కుడికాల భాస్కర్ అన్నారు. బీసీ ఆజాది ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మండ లం లోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన చిదురా ల సతీష్ ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శనివారం ప్రెస్ క్లబ్ సమావేశం లో కుడికాల భాస్కర్ మాట్లా డుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేసి బీసీ ఉద్యమాన్ని బలోపే తం చేస్తామని తెలిపారు. జనాభాలో 52శాతానికి పైగా ఉన్న బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజ కీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారిని అభివృ ద్ధి చేయడమే దేశ అభివృ ద్ధి అవుతుందని అన్నారు, బీసీలకు జనాభా ప్రాతిప దికన వాటకోసం,చట్ట సభ లలో రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని అన్నారు. రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు సూదన్ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి జినుకల లక్ష్మణ రావు, వరంగల్ జిల్లా అధ్య క్షుడు గజవెల్లి మనోహర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాత్రికేయులకు నోటీసులు పంపడం పత్రికా స్వేచ్ఛను హరించి వేయడమే




మందమర్రి టౌన్ మార్చి 22 (తెలంగాణ వాణి విలేకరి)

నస్పూరి వినయ్ ఆత్మ హత్య ఘటనలో వినయ్ భార్య భాగ్యలక్ష్మి పాత్రి కే యుల సమక్షం లో ఆరోపించిన వార్తలను ప్రచురించిన పాత్రి కే యులకు లీగల్ నోటీసులు పంపడం పత్రికా స్వేచ్ఛను హరించి వేయడమేనని మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాండ్ల సంజీవ్,కడారి శ్రీధర్, కోశాది కారి బూర్ల రాజు పేర్కొన్నారు. శనివారం ప్రెస్ క్లబ్ సమావేశం లో వారు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతానికి చెందిన నస్పూరి వినయ్ గత ఫిబ్రవరి మాసంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషయం అందరికి తెలిసిందేనని, ఇట్టి ఘటనపై వినమ్ భార్య భాగ్యలక్ష్మి, మార్చి 19న మన మందమర్రి ప్రెస్ క్లబ్ లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.... తన భర్త వినయ్ మృతికి అంగడి బజార్ ప్రాంతానికి చెందిన వొడ్నాల శ్రీనివాస్, తన భార్య మమత తో పాటు మరో నలుగురు కారకులని ఆరోపించారు, నా భర్తపై అనుమానంతో వోడ్నాల శ్రీనివాస్ తో పాటు అతని మిత్రులు పలు సార్లు దాడి చేయగా వేధింపులు భరించలేక నా భర్త ఆత్మ హత్య కు పాల్పడినట్లు తెలిపారు. ఇట్టి వార్తను ప్రెస్ క్లబ్ పత్రికా,మీడియా సభ్యులు. విధినిర్వహణలో భాగంగా ప్రచురించడం జరిగిందని అన్నారు.ఇట్టి వార్తలను ప్రచురించిన క్లబ్ సభ్యులు వజీర్ హుస్సేన్, సాటి పాత్రికేయులు గుడికందుల రమేష్ లకు న్యాయవాది సదన్ కుమార్ ద్వారా వొడ్నాల శ్రీనివాస్ లీగల్ నోటీసులు పంపించడం జరిగిందని అన్నారు. వార్తలను ప్రచురించిన పాత్రికేయులకు నోటీసులు పంపించడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. దీనిపై సదరు న్యాయవాది, వొడ్నాల శ్రీనివాస్ లు పునః సమీ క్షించాలని అన్నారు. ఈ సమావేశం లో పాత్రికేయులు సలామొద్దీన్, విత్తనాల శ్రీనివాస్, వజీర్ సుల్తాన్ పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో విజయవంతముగా ముగిసిన ఇంటర్ పరీక్షలు..

**-డి ఐ ఈ ఓ ను అభినందన**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



నిజామాబాద్ మార్చి 22: (తెలంగాణ వాణి ప్రతినిధి)

నిజామాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినందుకు డీ ఐ ఈ వో తిరుమల పూడి రవికుమార్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో డిఐఈఓ తో పాటు ఇంటర్ బోర్డు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు.2024-25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ఇంటర్ విద్య అధికారితో పాటు పరీక్షల నిర్వహణ కమిటీని అభినందించారు. అనంతరం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అంద చేశారు కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి తిరుమలపుడి రవికుమార్, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియోదిన్, అస్లాం, హై పవర్ కమిటీ శ్రీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు జిల్లా పరీక్షల విభాగంకు విద్యుత్ శాఖ, ఆర్టీసీ, ఆరోగ్యశాఖ, పోస్టల్, శాఖ, పోలీస్ శాఖ మున్సిపల్, గ్రామ పంచాయతీ, విభాగాలు సహకరంతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఎప్పటికప్పుడు తమకు సహకరిస్తూ అన్ని విభాగాలను సమన్వయం చేసి తమను ఇంటర్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసేందుకు ముందుకు నడిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ఆర్ చౌరస్తా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



నిజామాబాద్, మార్చి 22(తెలంగాణ వాణి ప్రతినిధి)

జిల్లా కేంద్రంలోని గుజరాతి ఫంక్షన్ హాల్ లో ఆర్ఆర్ చౌరస్తా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాంభూపాల్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దండు శేఖర్, సిర్ప రాజు, గాండ్ల లింగం లు పాల్గొని నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. అసోసియేషన్ అధ్యక్షులుగా జిల్లెల్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పసుల నర్సింగ్ రావు, కోశాధికారిగా గొల్లపల్లి రమణ గౌడ్,లతో పాటు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ సంఘ సభ్యులు సమైక్యంగా ఉంటూ కార్యకలాపాలు జరపాలని, రియల్ ఎస్టేట్లో జరుగుతున్న మోసాలను అరికడుతూ వ్యాపారాలు కొనసాగించాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువలు పూలమాలలతో సత్కరించారు.

## అధ్యాపకులు వృత్తి నిబద్ధతతో పని చేయాలి

**జిల్లా ఇంటర్ విద్య అధికారి టి రవికుమార్**

నిజామాబాద్ మార్చి 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వృత్తి నిబద్ధత తో పని చేసి వారి భవిష్యత్ ను తీర్చి దిద్దాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నూతన జూనియర్ అధ్యాపకులను జిల్లాలో నియమించిన సందర్భంగా జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఖిల్లా బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో అధిక సంఖ్యలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో విద్యార్థులను చేర్పించి, వారికి కార్పొరేట్ విద్యకు ధీటుగా బోధిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్యా మాట్లాడుతూ అధ్యాపక వృత్తి కి అవకాశం సాధించిన వారందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ శాయశక్తులా కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. లక్షలాది రూపాయలను వెచ్చిస్తూ ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న వారిని ప్రభుత్వ కళాశాల ల వైపు మళ్లించేందుకు కృషి చేస్తూ మంచి విద్యాబోధనను అందించాలని ఆకాంక్షించారు. కళాశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యాపకులను జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం తరపున సన్మానించారు.సమావేశంలో ప్రిన్సిపాల్ ల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నయ్య ప్రధాన కార్యదర్శి చంద్ర విట్టల్ ప్రిన్సిపాల్ లు కాలింగ్ పాషా, శ్రీనాథ్, రజియుద్దిన్ అస్లాం, గంగాధర్, ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణ, మహిళా కార్యదర్శి పవన సంయుక్త కార్యదర్శి సురేష్ బాబు, కోశాధికారి ప్రసాద్, సభ్యులు జాఫర్, ప్రకాష్, రఘునందన చార్యులు, సురేష్, శంకర్, అరవింద్ పలువురు సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.సర్వీస్ కమిషన్ ద్వారా నియమితులైన 46 మంది ప్రభుత్వ జూనియర్ అధ్యాపకులు జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధుల్లో చేరారు. వీరందరూ ప్రభుత్వ అధ్యాపకుల సంఘంలో చేరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు నర్సయ్యా ప్రకటించారు.

## సబ్ జైల్ ను సందర్శించిన జిల్లా జడ్జి

లక్షెట్టిపేట, మార్చి 22(తెలంగాణ వాణి) పట్టణంలోని

సబ్ జైల్ ను జిల్లా జడ్జి శ్రీనివాసులు శనివారం సందర్శించి సబ్ జైల్ సిబ్బందికి, అండర్ ట్రైన్ స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. ఈ ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ శ్రీనివాసులు మాట్లాడుతూ.... ఖైదీలందరూ సత్ప్రవర్తన తో మెలిగి, ఉత్తమ జీవితాన్ని అనుభవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అసాదుల్లా షరీఫ్, సబ్ జైల్ సూపర్డెంట్ తేజావత్ స్వామి, జైలు సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

## దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్, మార్చి : 22 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈరోజు ఇచ్చోడ, నేరడిగుండా, సిరికొండ మండలాల పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ, మొదటగా సిబ్బంది ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల పై కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలాల పరిధిలో జాతీయ రహదారి ఉన్నందున ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ ఎక్కువగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తూ, రోడ్డు ఇంజనీరింగ్ తప్పిదం ఉన్న ప్రదేశాలలో సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, జిగ్జాగ్ పద్ధతిని ఆవలంబిస్తూ ప్రమదాలను అరికట్టాలని తెలిపారు. మండలాల పరిధిలో ఎలాంటి మత్తు పదార్థాలను, గంజాయి పండించడం సేవించడం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇచ్చోడ మండల కేంద్రంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తదితకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ముందస్తు మీటింగ్లు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ముఖ్యంగా రహదారిలో దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు మద్యం సేవించడం లాంటి వాటిని ఉపేక్షించకుండా నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అప్రమత్తమై విధుల నిర్వర్తించాలని సూచించారు. ఆదివాసి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలను నష్టపోతారు అనే విషయాన్ని తెలియజేస్తూ చైతన్య పరచాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఉన్న సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, యువతకు చదువుతూ ఉన్న లబ్ధిపై అవగాహన కల్పించే చైతన్యపరచాలని సూచించారు. స్టేషన్ల పరిధిలో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ , ఇచ్చోడ సిఐ భీమేష్, ఎస్సైలు తిరుపతి, శ్రీకాంత్, శివరాం ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇరువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి

లక్షెట్టిపేట మార్చి 22 (తెలంగాణ వాణి)

లక్షెట్టిపేట : ఇరువురి మధ్య సివిల్ సమస్య ఉన్నందున న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి అనిఎమ్మార్వో దిలీప్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధి లోని ఇటిక్యాల కు చెందిన బుద్ధి శ్రీనివాస్ తండ్రి: పోషం, నివాసం: ఇటిక్యాల మండల ప్రజా ఫిర్యాదుల క్రింద మండల స్థాయి కమిటీ లక్షెట్టిపేట వద్ద పెట్టుకున్న దరఖాస్తు ఇటిక్యాల వాటర్ ట్యాంక్ వద్ద బుద్దె బాణయ్య తండ్రి: చిన్నయ్య ,సర్వే నెంబర్: 370, విస్తీర్ణం: 0:0650 గుంటల భూమి ఉందని 04/08/2017 నాడు శ్రీనివాస్, తండ్రి పోశం వివాసం: ఇటిక్యాల కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఆ భూమి లో ఇంటి నిర్మాణం కొరకు తెచ్చుకున్న ఇటుకలు, సిమెంట్, ఇతర సామగ్రిని ఇటిక్యాల కు చెందిన బుద్ధి చంద్రయ్య, తండ్రి: ఎర్రయ్య, అతని కుటుంబ సభ్యులు ద్వంసం చేశారని వారి పై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలనే ఫిర్యాదు చేయగా ఆ విషయమై విచారణ కొరకు ఇరువురికి 19/05/2025 బుధవారం మోఖా పై హాజరు కావాలని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అట్టి విషయమై మోఖా పరిశీలన కొరకు వెళ్లగా ఇరువురి సభ్యులను, ఊరి పెద్దల సమక్షంలో విచారించగా, ధరఖాస్తుదారు బుద్దే శ్రీనివాస్, తండ్రి: షోశం మొఖాపై ఉన్నాడన్నారు. కానీ వారి వద్ద అట్టి భూమికి సంబంధించిన ఎలాంటి చెల్లుబాటు అయ్యే పత్తములు లేవని తెలిసిందన్నారు. బుద్ధె బాణయ్య ఇచ్చిన భూమి సర్వేనెంటర్: 370 ను ఎక్కడ కూడా ప్రస్తాపించడం జరగలేదన్నారు. బుద్దె చంద్రయ్య, తండ్రి: చిన్నయ్య, తమ వద్ద సర్వే నెంబర్ 370 లో విస్తీర్ణం: 0.17 తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పాస్ బుక్ పుస్తకం చూపించడం జరిగిందన్నారు. కావున ఇట్టి విషయం పై ఇరువురు సివిల్ న్యాయస్థానంను సంప్రదించగలరని సూచించించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ పి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.లక్షెట్టిపేట : ఇరువురి మధ్య సివిల్ సమస్య ఉన్నందున న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి అని ఎమ్మార్వో దిలీప్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధి లోని ఇటిక్యాల కు చెందిన బుద్ధి శ్రీనివాస్ తండ్రి: పోషం, నివాసం: ఇటిక్యాల మండల ప్రజా ఫిర్యాదుల క్రింద మండల స్థాయి కమిటీ లక్షెట్టిపేట వద్ద పెట్టుకున్న దరఖాస్తు ఇటిక్యాల వాటర్ ట్యాంక్ వద్ద బుద్దె



బాణయ్య తండ్రి: చిన్నయ్య ,సర్వే నెంబర్: 370, విస్తీర్ణం: 0:0650 గుంటల భూమి ఉందని 04/08/2017 నాడు శ్రీనివాస్, తండ్రి పోశం వివాసం: ఇటిక్యాల కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఆ భూమి లో ఇంటి నిర్మాణం కొరకు తెచ్చుకున్న ఇటుకలు, సిమెంట్, ఇతర సామగ్రిని ఇటిక్యాల కు చెందిన బుద్ధి చంద్రయ్య, తండ్రి: ఎర్రయ్య, అతని కుటుంబ సభ్యులు ద్వంసం చేశారని వారి పై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలనే ఫిర్యాదు చేయగా ఆ విషయమై విచారణ కొరకు ఇరువురికి 19/05/2025 బుధవారం మోఖా పై హాజరు కావాలని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అట్టి విషయమై మోఖా పరిశీలన కొరకు వెళ్లగా ఇరువురి సభ్యులను, ఊరి పెద్దల సమక్షంలో విచారించగా, ధరఖాస్తుదారు బుద్దే శ్రీనివాస్, తండ్రి: షోశం మొఖాపై ఉన్నాడన్నారు. కానీ వారి వద్ద అట్టి భూమికి సంబంధించిన ఎలాంటి చెల్లుబాటు అయ్యే పత్తములు లేవని తెలిసిందన్నారు. బుద్ధె బాణయ్య ఇచ్చిన భూమి సర్వేనెంటర్: 370 ను ఎక్కడ కూడా ప్రస్తాపించడం జరగలేదన్నారు. బుద్దె చంద్రయ్య, తండ్రి: చిన్నయ్య, తమ వద్ద సర్వే నెంబర్ 370 లో విస్తీర్ణం: 0.17 తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పాస్ బుక్ పుస్తకం చూపించడం జరిగిందన్నారు. కావున ఇట్టి విషయం పై ఇరువురు సివిల్ న్యాయస్థానంను సంప్రదించగలరని సూచించించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ పి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు కష్టపడి చదివి టైమ్ మేనేజ్మెంట్ చేసుకుంటూ పరీక్షలు రాయాలి

**-10వ తరగతి పరీక్షా కేంద్రాలు**

**తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ సాయి చైతన్య**



నిజామాబాద్ మార్చి 22:(తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రతీ ఒక్కరు కష్టపడి చదివి టైమ్ మేనేజ్మెంట్ చేసుకుంటూ పరీక్షలు రాయాలనీ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, జిల్లా కేంద్రంలోని పరీక్షలు జరుగుతున్న ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ల పరీక్ష కేంద్రాలను శనివారం సందర్శించి పరీక్షా సరళి పరిశీలించారు.పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 అమలులో ఉంటుందని, అన్ని పరీక్ష కేంద్రాలవద్ద ఎలాంటి అవంచనియా సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ను సమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దని ప్రతీ ఒక్కరు కష్టపడి చదివి టైమ్ మేనేజ్మెంట్ చేసుకుంటూ పరీక్షలు రాయాలని కోరారు. విద్యార్థులు నిర్నిత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు రావాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు అన్నారు. అలాగే స్పార్ట్ వాల్వేషన్ జరుగుతున్న నిర్మల హృదయ స్కూల్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, బందోబస్తు సిబ్బంది ఉన్నారు.

## మా కుటుంబం పై అర్ధ రహిత ఆరోపణలు చేయడం సరికాదు



మందమర్రి టౌన్ మార్చి 22 (తెలంగాణ వాణి విలేకరి)

పట్టణం లోని ఎమ్మెల్యే కాలనీ సమీపంలో గల 195 సర్వే గల భూమి లో బ్లాక్ మెయిల్ చేస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నానని మా కుటుంబం పై చేసిన ఆరోపణలు అర్ధ రహితమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు మొయ్య వేణు గోపాల్ పేర్కొన్నారు.శనివారం ప్రెస్ క్లబ్ సమావేశం లో ఆయన మాట్లాడుతూ శుక్రవారం ప్రెస్ క్లబ్ సమావేశం కాంగ్రెస్ నాయకులు మా కుటుంబం పై భూ కబ్జా ఆరోపణలు చేయడం విచారకరమని అన్నారు. ఎమ్మెల్యే వివేక్ పై మా పార్టీ నాయకులు చేసిన అనుచిత వాక్యలకు క్షమాపణ చెపుతున్నానని అన్నారు.అంబెడ్కర్ భవన ఏర్పాటుకు గతం లో మార్కెట్ సమీపంలో స్థలం కేటాయించినప్పటికి సింగరేణి స్థలం కావడం తో దానిని విరమించు కున్నారని, దీనిపై ఎమ్మెల్యే కాలనిలో ఏర్పాటుకు అధికారులు నిర్ణయించుకొని ఎకరం స్థలం కేటాయించారని అన్నారు. ఇట్టి భూమిలో కబ్జాకు పాల్ప డతున్నారని ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేశానని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే వివేక్ ను కలువగా ఇట్టి సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ తెలుపడంతో స్థలం చుట్టు కాంపౌండ్ వాల్ వేశారని అన్నారు కానీ దీనికి విరుద్దంగా కాంగ్రెస్ నాయకుడు పైడి మల్ల నర్సింగ్ మా కుటుంబం భూ కబ్జాలు, బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నానని నాపై ఆరోపణలు చేయడం ఆయన అవగాహన రాహిత్యమేనని అన్నారు. నా పై చేసిన ఆరోపణలకు నర్సింగ్ ఆధారాలు చూపాలని లేని పక్షంలో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మొయ్య రాంబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీపీ ని కలిసిన నుడా చైర్మన్

నిజామాబాద్, మార్చి 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)



జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి సాయి చైతన్య ను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి తో పాటు, నూడ చైర్మన్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవేణు,,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, మాజీ కార్పొరేటర్ కొండపాక రాజేష్ లు సీపీ ని కలిసి పుష్పగుచ్ఛం అందజెశారు.

## డిగ్రీ గెస్ట్ లెక్చరర్లపై అసెంబ్లీ లో ప్రస్తావన పై ఎమ్మెల్యే కి ధన్యవాదలు




ఉట్నూర్.మార్చి :22 (తెలంగాణ వాణి )

గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లలో విధులు నిర్వర్తిస్తున్నా గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై శనివారం అసెంబ్లీ లో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రస్తావించినందున ఉట్నూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గెస్ట్ లెక్చరర్లు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంధర్భంగా ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర నాయకులు సోగాల ప్రవీణ్, సయ్యద్ జావిద్ అలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో డిగ్రీ కాలేజ్ లో గెస్ట్ లెక్చరర్ల కోసం ఇంటర్వూలు ద్వారా ఎంపిక కావడం జరుగుతుందన్నారు. మాకు 12నెలల వేతనం ఇవ్వడం లేదని రోజు వారి ఆధారంగా జీతం చెల్లించడం జరుగుతుందన్నారు. తమకు ప్రతి సంవత్సరం ఆటో రెన్యువల్ చేసి, 12నెలల జీతం చెల్లించాలని, ఇతర సమస్యలపై నియోజకవర్గ ఎమ్మెల్యే బోజ్జు పటేల్ ను కలసి విన్నవించడం జరిగిందన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టిలో తీసుకెళ్లేందుకు శనివారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడాన్ని ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ లైక్చరర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో బి సి లకు తీవ్ర అన్యాయం

మందమర్రి టౌన్ మార్చి 22 (తెలంగాణ వాణి విలేకరి)



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగ నియామకాల లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపగా, ఆ తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో మాత్రం బీసీలకు జనాభా దామాషానా కేటాయింపులు చేయాల్సి ఉండగా కేవలం 11 వేల కోట్లు మాత్రమే కేటాయించడం భాధకరమని ఏ ప్రాతిపదికన బీసీలకు న్యాయం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లే బడ్జెట్లో కూడా 42 శాతం కేటాయింపులు చేయాలని కోరారు. బీసీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే జనాభ కు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు.




TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

# తెలంగాణ"ఆత్మ"ను ఆవిష్కరించిన 'మా భూమి'

ఈ ఫొటో సినిమాలోని సన్నివేశానికి సంబంధించినది కాదు... కానీ,తెలుగులో చరిత్రను సృష్టించి న సినిమాలోని ఒక పాట చిత్రీకరణ పూర్తయిన వెంటనే స్టిల్ ఫొటో గ్రాఫర్ తీసిన ఫోటో ఇది.ఫొటోలో ఉన్న ఈ ముగ్గురు ప్రజా కళారూపా లైనపాటను,మాటను,నృత్య రూపకాలు యావద్దేశంలోని పట్టణ ప్రాంతాలతో పాటు,మారుమూల ప్రాంతాల్లోని గుడిసెల్లోకి,అడవి ప్రాంతాల్లోని తండాలకు,గూడెలకు తీసుకువెళ్లి చరిత్రను సృష్టించిన ప్రముఖులు.1979 లో అంటే 45 ఏళ్ల క్రితం ప్రముఖ సినిమా దర్శకులు బి.నర్సింగరావు గారి సారధ్యంలో వెలువడిన" మా భూమి"చిత్రంలోని"బండెనుక బండి కట్టి...పదహారు బండ్లు కట్టి... ఏ బండ్లే వస్తవ్ కొడుకో...నైజాం సర్కరోడా"అన్న పాట చిత్రీకరణ 1979 లో ప్రస్తుత సిద్దిపేట జిల్లాలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలోని మాదిగ వాడలో జరిగింది.పాట చిత్రీకరణ పూర్తికాగానే తీసిన ఫొటోలో "మా భూమి" సినిమా నిర్మాత,నటులు బి.నర్సింగరావు (మధ్యలో),ఆయనకుఎడమవైపునచిత్రంలోని ఆ పాటను పాడి,నటిం చిన ప్రజా వాగ్గేయకారులు గద్దర్, కుడి వైపున చిత్రంలో నటించిన ప్రజాకళాకారుడు భూపాల్ రెడ్డిలు వున్నారు.1970 ప్రాంతంలో సామాజిక స్పృహతో బి.నరసింగరావు నిర్వహించిన "ఆర్ట్ లవర్స్" ద్వారా చైతన్యం పొందిన గద్దరన్న, భూపాల్ రెడ్డి లు "ఆర్ట్ లవర్స్" ఆ తర్వాత "జననాట్య మండలి"గా ఆవిర్భవించడానికి నరసింగ రావు తో పాటు క్రియాశీల పాత్రను నిర్వహించిన విషయం విదితమే...

**వాస్తవిక చిత్రం"మా భూమి**

నిజాం రాచరిక వ్యవస్థలో ఒకవైపు పాలకుల,మరోవైపు పాలకుల అండ చూసుకుని జమీందార్లు, జాగీర్దార్లు,భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలు,అణచివేతలతో నిరుపేద వర్గాలకు చెందిన ప్రజల జీవితాలు ఎలా ఛిద్రమైపోయాయో, అలాగే పేద రైతాంగం పీడన నుండి విముక్తి కోసం సంఘటితమై జరిపిన సాయుధపోరాటాన్ని కళ్ళకు కట్టినట్టు చూపిన చిత్రం "మా భూమి"తెలుగులో వ్యాపార సినిమాలు రాజ్యమేలుతున్న దశలో వాస్తవికతో కూడిన చిత్రంగా ప్రజాలముందుకు వచ్చిన " మాభూమి"సినిమా అప్పటికి, ఇప్పటికి తెలుగు చలన చిత్ర రంగంలో ఒక అద్భుతమైన ప్రయోగం.వాస్తవిక చిత్రాల దర్శకునిగా సినిమా ప్రపంచంలో పేరు గాంచిన సత్యజిత్ రే,రాజకీయ నిబద్ధతతో సమాజంలోని ఆర్థిక దుస్థితికి, సామాజిక అసమానతలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చే దర్శకులు మృణాల్ సేన్,ఫ్యూడల్ వ్యవస్థలోని రైతుల దీనబాధల్ని,దోపిడీకి గురయ్యే జనజీవితాల్ని,వారు చేపట్టే పోరాటల్ని ఆధారంగా చేసుకుని సినిమాలను నిర్మించిన శ్యామ్ బెనెగల్ లాంటి సృజనాత్మక దర్శకుల ప్రభావం"మా భూమి" చిత్ర నిర్మాత బి.నర్సింగరావు ను బలమైన ప్రచార సాధనమైన సినిమా రంగంవైపు అడుగులు వేయడానికి ప్రేరేపించివుం డవచ్చూ...ప్రముఖ రచయిత కిషన్ చందర్ హిందీ లో రాసిన"జబ్ ఖేత్ జాగే" నవల ఆధారంగా తెలుగులో తెలంగాణ నేటివిటీతో సినిమాను నిర్మించేందుకు బి.నర్సింగరావు ప్రయత్నాలను ప్రారంభించారు.అంతకు ముందే తెలుగులో ఒక చిత్రానికి(ఒకవూరి కథ) దర్శకత్వం వహించిన మృణాల్ సేన్ ను తాము తీయబోయే చిత్రానికి దర్శకత్వం వహించవల్సిందిగా అడిగారట.తనకు తీరికలేక లేకపోవడంతో అప్పటికే బెంగాలీలో డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మిస్తున్న యువదర్శకుడు గౌతమ్ ఘోష్ పేరును స్వయంగా మృణాల్ సేన్ సూచించారట...ఆవిధంగా చైతన్య చిత్ర ఇంటర్నేషనల్ నిర్మాణ సంస్థ



నిర్మాతలుగా బి.నర్సింగ రావు,జి.రవీంద్రనాథ్,దర్శకుడుగా బెంగాల్ కు చెందిన గౌతమ్ ఘోష్ సారధ్యంలో"మా భూమి"చిత్ర నిర్మాణం మొదలయ్యింది.కిషన్ చందర్ నవల"జబ్ ఖేత్ జాగే"ఆధారంగా తాము తీయ బోయే సినిమా కోసం చిత్ర దర్శకుడు గౌతంఘోష్ రాసుకున్న సినిమా స్క్రిప్ట్ నిర్మాత బి.నరసింగరావు కు నచ్చలేదట.అంతకుముందే ఆర్ట్స్ లవర్స్ లోను,ఆ తర్వాత జననాట్య మండలిలోను గద్దర్ తో సహా అనేకమంది కళాకారులకు ప్రజా సాహిత్య సాంస్కృతిక అంశాల్లో భాగమైన పాట,మాట,నృత్య రూపకాల్లో దిశానిర్దేశం చేసి, విశేషమైన అనుభవం కలిగి ఉన్న బి.నరసింగరావు గౌతమ్ ఘోష్ రాసిన సినిమా స్క్రిప్ట్ ను కాస్త పక్కకు పెట్టి,గౌతసం ఘోష్ తో పాటుతాము ఏర్పాటు చేసుకున్న రచయితల టీం తో మేధోమధనం చేశారట.తాము తీయబోయే సినిమాకు అవసరమైన పరిస్థితులను,తెలంగాణ ప్రాంత స్థితిగతులను అవగాహన చేసుకునేందుకు దర్శకులు గౌతమ్ ఘోష్ సారథ్యంలోని సినిమా రచనా బృందం నల్గొండ,మెదక్, వరంగల్ జిల్లాలో పర్యటించారు.కడివెండి,బాలముల,సూర్యాపేట,వరంగల్ ప్రాంతాల్లో తెలంగాణ సాయుధపోరాటంలో ప్రత్యక్ష%శీ%గా పాల్గొన్న వారితో ఇంటర్వ్యూలు చేసి,ఫొటోలు తీసి,రావినారాయణ రెడ్డి,ఆరుట్ల రామచంద్రారెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య,మాకినేని బసవపున్నయ్య లు తదితరులు తెలంగాణ సాయుధపోరాటంపై రాసిన డాక్యుమెంట్లతో పాటు ఆ నాటి పోరాటంపై వచ్చిన పుస్తకా లను అధ్యయనం చేయడమే గాక,ఆనాటి పత్రికలు గోల్కొండ, మీజాన్ లలో తెలంగాణ సాయుధ పోరాటంపై ప్రచురించిన రిపోర్ట్ లపై రీసెర్చ్ చేశారు.అంతేకాదు ఈ బృందం నాటి గ్రామీణ జీవనంలో సబ్బండ వర్గాలప్రజలు మాట్లాడే మాటల తీరును,కట్టు,బొట్టును, వారు కుల వృత్తుల్లోనూ,చేతి బృత్తుల్లోనూ ఆ రోజుల్లో వినియోగించిన పనిముట్లను, ఆచార వ్యవహారాలను నిశితంగా అధ్యయనం చేసిన ఫలితంగా నే"మా భూమి" సినిమా స్క్రిప్ట్ తయారైంది. 1935 నుండి 1948 వరకు తెలంగాణ ప్రాంతంలోని ప్రజలు మాట్లాడిన మాటల తీరు మనకు "మా భూమి" సినిమాలో వివిధ పాత్రల ద్వారా మనకు అచ్చ తెలంగాణ యాసలో కొట్టొచ్చ చినట్టు కన్పిస్తాయి.అలాగే ఆ నాటి నిజాం పాలనలో పోలీసులు,రజాకా ర్లు,వీరి అండ చూసుకుని తెలంగాణ ప్రాంతంలోని జమీం దార్లు,భూస్వాములు ప్రజలను కేవలం వారు వినియోగించుకునే పనిముట్లుగా భావించి,వారి చేత వెట్టి చాకిరి చేసిన తీరును, మహిళల పట్ల వారు జరిపిన నిర్బంధ లైంగిక దాడులను మనకళ్లముందుంచుతుంది"మా భూమి" సినిమా.అంతేకాదు,ఆ రోజుల్లో



బానిసలుగా,నిస్స హాయులైన ప్రజలు,పేద రైతాంగం హైదారాబాద్ లాంటి పట్టణంలో కార్మికవర్గం చేత చైతన్యం పొంది,తమ గ్రామాల్లో సంఘంగా ఏర్పడి,ఆ నాటి గ్రామాల్లోని భూస్వాములు,జమీందార్లకు,నిజాం పోలీసులకు వ్యతిరేకంగా సాగించిన సాయుధపోరాటాన్ని వాస్తవిక కోణం లో చిత్రీకరించిన తీరు అద్భుతం.1979 లో విడుదలైన"మా భూమి" సినిమా ఆ రోజుల్లో సినిమా థియేటర్లలో సంవత్సరం పాటు ప్రదర్శించ బడింది.వాస్తవిక సినిమాలను ప్రజలు ఏవిధంగా ఆదరిస్తారో దీనివల్ల మనకు అర్థం కాగలదు. "మా భూమి" సినిమా గురించి నేటి తరం కూడా చర్చించుకోవడం గమనార్హం.అప్పటికి,ఇప్పటికి"మాభూమి" ప్రజల సినిమా,ప్రజా పోరాటాల సినిమా.



**ఆవునూరి సమ్మయ్య**

## జలమే జగతికి ప్రాణాధారం.. జలమే ప్రగతికి మూలాధారం

చౌటుప్పల్ మార్చి 22( తెలంగాణ వాణి ప్రతినిది)

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రత్న నగర్ నందు గల సక్సెస్ పాఠశాల ఆవరణంలో ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్త చినుకని యువరాజు మాట్లాడుతూ.. జలమే జీవనాధారం నీరు లేనిదే సమస్త జీవకోటి మనుగడ లేదని అన్నారు.జీవ పరిణామం ప్రారంభమైందే సముద్ర గర్భంలో అనే విషయాన్ని గుర్తు చేశారు. ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నారని అన్నారు. అవసరానికి మించి వాడుతూ నీటిని వృధా చేస్తున్నామని తెలిపారు. దీంతో సమీప భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరిగే రోజులు కూడా రానున్న అనడంలో ఆశ్చర్యమేమీ లేదంటే అతిశయోక్తి కాదేమో,ఈ పరిస్థితి రాకూడదని ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి "ప్రపంచ జల దినోత్సవం" నిర్వహిస్తున్నద%ౌ

## కొమ్మూరి సత్తెమ్మ దశ దినకర్మ

**ప్రతాప్ రెడ్డి మాతృమూర్తికి నివాళ్లు అర్పించిన ఉద్యమ కారులు**

జనగామ:మార్చి 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

జనగామ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డిని తెలంగాణ ఉద్యమకారులు పరామర్శించి ఆయన మాతృమూర్తి దివంగత కొమ్మూరి సత్తెమ్మకు ఘన నివాళులు అర్పించారు.90సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే.ఆమెకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు.ఈరోజు ఆమె దశదిన కర్మ సందర్భంగా వేలాది మంది హాజరై ఆమె చిత్ర పటం ముందు పుష్ప గుచ్చాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్,సహా అనేక మంది ఉద్యమకారులు పాల్గొన్నారు. వారిలో అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త సాదం రాజన్న యాదవ్,జనగామ జిల్లా అధ్యక్షులు,మరియు తెలంగాణ బి.సి కులాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిరాజ్ యాదవ్, చిలువేరు ఉప్పలన్న,బుస్స కిష్టయ్య, ఆరె సాయిలు, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి,కొమిరె ఏల్లన్న,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు

**అసిస్టెంట్ ప్రొఫెసర్ బెజుగామ శ్రీధర మూర్తి కి డాక్టరేట్**

వర్ధన్నపేట : మార్చి 22(తెలంగాణ వాణి ఆర్ సి)

వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యు), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సి యస్ ఈ - నెట్‌వర్క్స్) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస ర్ గా పనిచేస్తున్న బెజుగామ శ్రీధర మూర్తి కి చెన్నైలోని డీమ్డ్-టు-బి యూనివర్సిటీ, భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ద్వారా పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేయబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. శనివారం కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, బి శ్రీధర మూర్తి "ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్ అండ్ సెగ్మెంటేషన్ తో ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణకు డీప్ లెర్నింగ్ మోడల్" అనే శీర్షికతో తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని అన్నారు. చెన్నైలోని భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. సెల్వప్రియ సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయ వంతంగా పూర్తి చేశారు.అతని పరిశోధనలు ఊపిరితిత్తుల కణితుల గుర్తింపు మరియు వర్గీకరణకు వర్తిస్తుంది. ఇది ఊపిరితిత్తుల క్యాన్సర్ గుర్తింపు యొక్క ఖచ్చితత్వాన్ని మెరుగు పరుస్తుంది. ఈ అద్భుతమైన పరిశోధన పని ప్రారంభ దశలలో ఊపిరితిత్తుల కణితులను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. పరిశోధన ప్రయాణంలో, శ్రీధర మూర్తి ప్రఖ్యాత అంతర్జాతీయ పత్రికలలో 4 సాంకేతిక పత్రాలను ప్రచురించారు అని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యంయల్ఏ, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు బెజుగామ శ్రీధర మూర్తిని శుభాకాంక్షల తో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ మరియు సిఎస్ఇ - నెట్‌వర్క్స్ విభాగం అధిపతి, డాక్టర్ వి. శంకర్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధి పతులు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు మరియు సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల బెజుగామ శ్రీధర మూర్తి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

## జల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు



వర్ధన్నపేట : మార్చి 22 (తెలంగాణ వాణి ఆర్ సి)

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట, పర్వతగిరి, ఆయినవోలు, హసన్ పర్తి, మండలాల పరిధిలోని పలు గ్రామాలలో ఇంకుడు గుంతలకు ముగ్గు పోసే కార్యక్రమం నీటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించారు ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడు కోవాలని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన నీటిని అంద జేయాల్సిన బాధ్యత మనదేనని నేతలు పేర్కొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.

కోదాడ:మార్చి22(తెలంగాణ వాణి ప్రతినిది).

అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామ శివారులో కొంతమంది చట్ట విరుద్ధంగా డబ్బులను పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా హుజూర్నగర్, కోదాడ, లక్కారం, గొండ్రియాల గ్రామానికి చెందిన 12 మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా 3 ముగ్గురిని పట్టుకోగా మిగతా 8 మంది పారిపోవడం జరిగిందని అన్నారు. వారి వద్ద నుండి 17,910/ రూపాయల నగదు, మరియు మూడు సెల్ ఫోన్లు, ఒక డ్రైవింగ్ లైసెన్స్, రెండు పాన్ కార్డ్స్ స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు నమోదు చేయడం జరిగిందని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

## ఘనపూర్ కాంగ్రెస్ లో గడ బిడైతున్నది గది చూసి ప్రతిపక్షాలకు గమ్మతి అయితున్నది



జనగామ:మార్చి22

(తెలంగాణ వాణి ప్రతినిధి)స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి వర్గానికి ఇందిర వర్గానికి మధ్య ఆధిపత్య పోరు చిలికి చిలికి గాలి వానైతున్నది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా,మేం ప్రతిపక్షంలో ఉన్నప్పటి. అవమానాలను మాత్రమే ఎదురుకుంటున్నామని వారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నరు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు తమ గోడును వెళ్ళబోసుకున్నారు.తమ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తల బ్రతుకులు బాగుపడతాయనుకున్నం గౌరవం లభిస్తుందని ఆశపడ్డం.కానీ వేరే పార్టీలో గెలిచి మా పార్టీలోకి వచ్చిన కడియం మాపై పెత్తనం చేస్తే ఎలా?మేము జెండాలు మోసి జనాలను ముఖ్యమంత్రి సభకు తరలిస్తే,కడియం వర్గీయులకు స్టేజి పాసులతో సహా విఐపీ,వివిఐపీ పాసులు ఇచ్చారని వారు తమ గోడును వెళ్ళబోసుకున్నారు.ఇందిర లేకపోతే స్టేషన్ ఘనపూర్లో కాంగ్రెస్ పార్టీనే లేదు.మేం పార్టీని ప్రభుత్వాన్ని పదవులు,కాంట్రాక్టులు అడగడం లేదు.పార్టీలో మమ్మల్ని గుర్తిస్తే చాలుఎమ్మెల్యే కడియం తన పద్ధతి మార్చుకోకపోతే గాంధీభవన్ కు వెళ్తాం,అవసరమైతే ఢిల్లీకి వెళ్లి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMNAGR-505 001(T.S), EDITOR: JERIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com